
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
గురువారం 12-03-2026 పేజీలు: 16



# అప్పన్న హుండీకి భక్తుల కానుకల వెల్లువ



2వ పేజీలో

# షాడో కార్పొరేటర్.. బరితెగింపు...!!



2వ పేజీలో

➭ 10 వార్డు లో కొండను మింగేసిన షాడో కార్పొరేటర్ ➭ తప్పుడు సర్వే నెంబర్లు తో రిజిస్ట్రేషన్లు ➭ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం ➭ ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా

## మే నెలాఖరుకు మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయాలి



**విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్:** మే నెలకి మే నెలాఖరినాటికి మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయాలని వియంఆర్డిఏ చైర్మన్ అధికారులను ఆదేశించారు. చైర్మన్, మెట్రోపాలిటన్ కమిషనర్

(తరువాయి 2వ పేజీలో)

# ఎట్టకేలకు సీపీ హామీతో పరిష్కారం..!



6 లో

➲ సిపి చొరవతో ప్రియుడి దాడి కేసులో పురోగతికి అడుగులు ➲ ఆనందపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు ➲ నాలుగు రోజులు గా న్యాయం చేయాలంటూ బాధితుల ఆందోళన ➲ ఇటీవలే సీపీకి ఫిర్యాదు ➲ బాధితుల కోరిక మేరకు విచారణ అధికారి మార్పు ➲ విచారణ అధికారిగా పద్మనాభం సీఐ శ్రీధర్

# ఏపీలో స్విగ్గి–జొమాటో సేవలకు బ్రేక్..!!



➢ మరో రెండు రోజుల్లో ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లకు హోటళ్ల బంద్ ➢ ఇరాన్ యుద్ధ ప్రభావం, గ్యాస్ కొరతతో హోటల్ రంగం కుదేలు ➢ రెండు రోజుల్లో స్విగ్గీ, జొమాటో ఆర్డర్లకు బంద్

6వ పేజీలో

# గ్యాస్ బండ గండం..!



✪ ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన
✪ బుక్ చేసినా సిలిండర్ రాక ఆలస్యం...
✪ స్పందించని కస్టమర్ కేర్
✪ ఇబ్బందులు పడుతున్న గృహిణులు

(వార్త 6వ పేజీలో)

# షాడో కార్పొరేటర్ బరితెగింపు..

**- 10 వార్డు లో కొండను మింగేసిన షాడో కార్పొరేటర్**
**- తప్పుడు సర్వే నెంబర్లు తో రిజిస్ట్రేషన్లు - నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం - ప్రభుత్వ భూమీ దర్జాగా కబ్జా - టౌన్ ప్లానింగ్ కనుసన్నల్లో భారీ అవినీతి**
**- సచివాలయం సెక్రటరీ నే రింగ్ మాస్టర్**
**- నిద్ర మత్తులో జీవీఎంసీ అధికారులు**

**అరిలోవ, మార్చి 11, మేజర్‌న్యూస్:** గ్రేటర్ జీవీఎంసీ కమిషనర్ గట్టిగా దృష్టి పెట్టకపోవడంతో ప్రస్తుతం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ శాఖలో అక్రమార్కుల అవినీతి భారీగా పెరిగిపోయింది.లంచం ఇస్తే గాని పనులు జరగడం లేదు.భవన నిర్మాణ యజమానుల నుంచి వేలు, లక్షల రూపాయలు లంచాలు దిగమింగి భవన నిర్మాణాలకు అడ్డగోలు అనుమతులు ఇచ్చేస్తున్నారు. ప్రభుత్వ టౌన్ ప్లానింగ్ నిబంధనలు తుంగలో తొక్కేయడం,నిర్మాణదారులు నిబంధనలు ఉల్లంఘించినా చూసీచూడనట్లు వ్యవహరించడం,అధ్వానంగా రికార్డుల నిర్వహణ, అనధికార నిర్మాణాలు కట్టడిచేయలేకపోవడం, అసలు ప్లాన్ లేకుండా ప్రైవేటు,ప్రభుత్వ స్థలాల్లో భవంతులు,ఇల్లులు కట్టుకోవడానికి అడ్డంగా అవకాశం ఇచ్చేస్తున్నారు. ఇలా ఒక్కటేమిటి అన్నింటా జీవీఎంసీ జోన్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు,సిబ్బంది అవకతవకలకు పాల్పడు తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అవినీతి అక్రమాలపై దృష్టి సారించాలని అవినీతి నిరోధక శాఖ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే...ఆదర్శ నగర్ 10 వార్డులో షాడో కార్పొరేటర్ బరితెగింపు అక్రమ నిర్మాణం వెలుగులోకి వచ్చింది.అనధికార అధికారంలో బరితెగిస్తూ దర్జాగా కొండను మింగేసి భారీ నిర్మాణానికి సూత్రదారుడైడు. సర్వే నెంబర్ 104 గా ఉన్న భూమిని 104/1గా మార్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో "షాడో" కార్పొరేటర్ కీలకంగా వ్యవహరిస్తూ, భూముల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, సంబంధిత వ్యక్తి అధికారులను ప్రభావితం చేస్తూ భూముల సర్వే నెంబర్ల మార్పు, రిజిస్ట్రేషన్ ప్రక్రియల్లో అనుమానాస్పదంగా వ్యవహరించినట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా పట్టణ ప్రణాళికా విభాగంలోని కొందరు అధికార్లతో కుమ్మక్కై భవన నిర్మాణాల వద్ద జోక్యం చేసుకుంటూ వసూళ్లు చేస్తున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో భూవివాదాలపై జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అధికారిక సూచనలు అమలు కాకపోవడం, వ్యవహారం లంబించడంతో స్థానిక ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. వార్డులో కొత్తగా జరుగుతున్న భవన నిర్మాణాల వద్ద అనుమతుల పేరుతో కొందరు వ్యక్తులు జోక్యం చేసుకొని డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్నారు. ఈ నేపథ్యంలో భూమి సర్వే నెంబర్ మార్పు, అక్రమ రిజిస్ట్రేషన్, నిర్మాణాల వద్ద వసూళ్ల ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**- నిబంధనల కు విరుద్ధంగా నిర్మాణం..**

ఆదర్శనగర్ 10 వార్డు లో కొండ ను తవ్వేసి అక్రమ నిర్మాణం..జీవీఎంసీ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించేశారు. వెళ్లే దారి లేదు.. వచ్చే నడక లేని కొండ దిగువ ప్రాంతంలో అడ్డగోల అక్రమ నిర్మాణం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల సాక్షి గా కట్టేశారు.స్థానికంగా షాడో కార్పొరేటర్ ఇచ్చే లంచాలు తో కళ్ళు మూసుకొని అక్రమ నిర్మాణం అడ్డుకోకుండా దర్జాగా అధికారుల కనుసన్నల్లోనే యదాచగా సాగిస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణం పై స్థానికంగా అనేకమంది జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం తో జాయింట్ కలెక్టర్ సమగ్ర నివేదిక ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ శాఖ కు ఆదేశాలు ఇచ్చిన ఇప్పటి వరకు ఎటువంటి నివేదిక ఇవ్వకుండా చోద్యం చూస్తూ కూర్చున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దీని బట్టి ఈ అక్రమ నిర్మాణం పై ఎంత అవినీతి జరిగిందో తెలుస్తోంది.

**- ప్రమాదం జరిగితే ఇంకా అంతే**

సెట్ బ్యాక్లు,గాలి వెలుతురు సదుపాయాలు,అగ్నిమాపక నిరోధక ఏర్పాట్లు లేకుండానే ఈ భారీ భవంతులు కట్టడానికి అక్రమంగా పర్మిషన్లు ఇచ్చేశారు.మొదట భవన నిర్మాణాల దరఖాస్తులను తిరస్కరించినప్పటికి అక్రమంగానే భారీ భవంతు నిర్మించేస్తున్నారు.ఇవన్నీ ఉన్నతాధికారులు దృష్టికి రాకుండా మేనేజ్ చేస్తున్నారు.నగరంలో జరిగిన ఇటువంటి అక్రమ భవన కట్టడాల పై గతంలో అనేకసార్లు ఏసీబీ, విజిలెన్స్ శాఖ తనిఖీలు చేసి నివేదిక ప్రభుత్వానికి ఇచ్చింది.ఇదే క్రమంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను లంచాలు దిగమింగడంతో అరెస్టులు కూడా చేసారు.అయినప్పటికీ జోన్ టూ టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బంది పనితీరు మారడం లేదు.మళ్ళీ యధావిధిగా లక్షలాది రూపాయలు లంచాలు దిగమింగుతూ భారీ భవంతుల అక్రమ కట్టడాలకు అనధికారికంగా అనుమతులు ఇస్తున్నారు.దింతో ఎక్కడ చూసినా అక్రమ భవన కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.

## మే నెలాఖరుకు మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయాలి



**విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్:** మే నెలకి మే నెలాఖరినాటికి మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయాలని వీఎంఆర్డీఏ చైర్మన్ అధికారులను ఆదేశించారు చైర్మన్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన సాంకేతిక విభాగపు సమీక్ష సమావేశంలో జోన్ల వారీగా పనుల ప్రగతిని సమీక్షించిన తదుపరి చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కార్యకలాపాలను ప్రారంభించేనాటికి, భోగాపురం ఎయిర్ పోర్టు కు అనుసంధానించే బృహత్ ప్రణాళిక ప్రాధాన్యత రహదార్లను మే నెలాఖరునాటికి పూర్తి చేస్తామన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు కు నగరం నుంచి ఎటువంటి అవరోధములు లేకుండా సమయానికి చేరుకోవడమే రహదారుల విస్తరణ ప్రధాన ఉద్దేశమని, ప్రస్తుతం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ రహదారులు నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం కూడా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు వి ఎం ఆర్ డి ఏ పరిధిలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో కూడా రహదారుల, పార్కుల నిర్మాణనికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ సంస్థ చేపట్టిన 7 ప్రాధాన్యత రహదారుల విస్తరణ పనులు ప్రస్తుతం సుమారు 60 శాతం వరకు పూర్తి అయ్యాయని, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా, అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో నిర్దిష్ట కాలపరిమితిలోగా ప్రాధాన్యత రహదార్ల పనులన్నీ ఎట్టి పరిస్థితుల్లో శత శాతం పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. అలాగే ప్రారంభించవలసిన కొత్త పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలకు తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్ కార్యదర్శి, మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, కార్యనిర్వహక ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిర్గమయ స్పెషల్ డ్రైవ్..

**- భిక్షాటన నుంచి 15 మందికి విముక్తి - విశాఖ పోలీసుల సేవా కార్యక్రమం లో యాచకులకు ఆశ్రయం**




ఆశీల మెట్ట, మేజర్ న్యూస్: విశాఖ నగరంలో భిక్షాటన నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో "జ్యోతిర్గమయ" స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మరో 15 మంది యాచకులను రక్షించి షెల్టర్ హోమ్‌కు తరలించారు. పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఆదేశాలతో కంట్రోల్ రూమ్ సి.ఐ. తమ సిబ్బందితో కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా రోడ్లపై భిక్షాటన చేస్తున్న 15 మంది యాచకులను గుర్తించి వారిని రక్షించి షెల్టర్ హోమ్‌కు తరలించారు. భిక్షాటన నిర్మూలనతో పాటు యాచకులకు సురక్షిత ఆశ్రయం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి కంట్రోల్ రూమ్ సి.ఐ. మరియు సిబ్బందిని అభినందించారు.

## అప్పన్న హుండీకి భక్తుల కానుకల వెల్లువ

**- 21 రోజుల్లో రూ.1.45 కోట్లకు పైగా ఆదాయం**

**సింహాచలం, మార్చి 11, మేజర్‌న్యూస్:** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సింహాచలంలో హుండీ లెక్కింపులో భక్తుల ఇచ్చే కానుకలు లెక్కించారు. గత నెల ఫిబ్రవరి 18న జరిగిన హుండీ లెక్కింపు తర్వాత నుంచి మార్చి 11 వరకు 21 రోజుల వ్యవధిలో ఆలయానికి మొత్తం రూ.1,45,71,407 ఆదాయం లభించినట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. హుండీ లెక్కింపులో భారతీయ కరెన్సీ నోట్లు రూ.1,35,19,208, కాయిన్స్ రూపంలో రూ.8,45,304, అలాగే పైడితల్లి ఆలయ నోట్లు రూ.1,94,490, కాయిన్స్ రూ.12,405 ఉన్నాయి. మొత్తం కలిపి రూ.1,45,71,407 దేవస్థానానికి సమకూరినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా భక్తులు బంగారం, వెండి కూడా కానుకగా సమర్పించారు. హుండీ లెక్కింపులో 51 గ్రాములు 10 మిల్లీగ్రాముల బంగారం, 4 కిలోలు 530 గ్రాముల వెండి లభించాయి. ఈ కాలంలో ఆలయానికి రోజువారీ సగటు హుండీ ఆదాయం సుమారు రూ.6,93,876గా నమోదైంది. ఇక విదేశీ భక్తుల నుంచి కూడా పలు దేశాల కరెన్సీలు. అమెరికా, సింగపూర్, యూఏఈ, కెనడా, ఒమాన్, నేపాల్, టాంజానియా వంటి దేశాల కరెన్సీలు హుండీలో దర్శనమిచ్చాయి. భక్తులు స్వామివారిపై ఉన్న భక్తిశ్రద్ధతో భారీగా కానుకలు సమర్పిస్తున్నారని దేవస్థానం అధికారులు తెలిపారు.

# సైబర్ నేరగాళ్లకు గట్టి షాక్...



# సీపీ పంజా

- సైబర్ నేరాలపై కఠిన చర్యలు
- 558 మంది అరెస్ట్
- సైబర్ మోసాలకు గురైన 1,240 మంది - బాధితులకి రూ.22.47 కోట్ల రీఫండ్
- రాష్ట్రంలోనే అత్యధికంగా బాధితులకి రీఫండ్ మేళా
- ఇదొక చారిత్రాత్మక మైలురాయి
- సైబర్ నేరాలని అరికట్టడానికి,వాటి మూలాలను ఛేదించడానికి ప్రత్యేక చర్యలు
- నేరస్తులకు చెక్ పెట్టేందుకు నిరంతరం పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- నేరస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి













**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**

నేరాలను అరికట్టడంలో ఆయనకు ఆయనే సాటి. ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, బాధితులకు న్యాయం చేయడంలో ఆయనను మించిన ఉత్తమ అధికారి లేరు. విశాఖ ప్రజలకు సత్వరమే న్యాయం అందించేందుకు ఆయన ఎప్పుడు ముందుంటారు. బాధితులకు న్యాయం చేసే విషయంలో ఆయన ఏనాడు కూడా వెనకంజ వేసింది లేదు. తన ఫోన్ నంబర్ ను ప్రజలకు నేరుగా ఇచ్చి, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ, అందరికీ ఆత్మీయ బంధువుగా మారారు. ఆయనే డాక్టర్ శంఖబ్రత బాగ్చి. విశాఖ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు విశాఖ పోలీసు శాఖలో పలు మార్పులు తీసుకొచ్చింది. శాంతి భద్రతల ప్రధాన అజెండాగా ముందుకు వెళుతూ అదే సమయంలో మహిళల రక్షణ కోసం అహర్నిశలు పనిచేస్తూ, విశాఖలో నేరాల నియంత్రణకు ఖచ్చితమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తూ ప్రజల అభిమానాన్ని పొందారు. ఇక సైబర్ క్రైమ్ నేరాలకు సంబంధించి ఆయన తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఎప్పుడు లేని విధంగా మొదటిసారిగా రాష్ట్రస్థాయిలో సైబర్ క్రైమ్ బాధితులకు అత్యధిక మొత్తాన్ని రీఫండ్ చేసిన ఘనతను దక్కించుకున్నారు. అయితే ఇటీవల విశాఖలో సైబర్ క్రైమ్ రేటు రోజురోజుకు పెరుగుతూ ఉంది. అదే స్థాయిలో ఫిర్యాదులు కూడా వస్తూ ఉన్నాయి. సిపి ఆదేశాలతో సైబర్ క్రైమ్ పోలీసులు తక్షణమే స్పందిస్తూ వచ్చిన ఫిర్యాదులు పై సమగ్రంగా విచారణ చేపట్టి, సైబర్ క్రైమ్ నేరస్థులకు చెక్ పెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. సిపి ఆధ్వర్యంలో నిర్వహించిన రీ ఫండ్ మేళాలో సుమారు రూ. 22 కోట్ల రూపాయలను బాధితులకు అందజేయడం జరిగింది. విశాఖపట్నం నగర పోలీస్ విభాగం సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటూ రాష్ట్రంలోనే అత్యధికంగా సైబర్ మోసాల బాధితులకు నష్టపరిహారం అందించి చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. బుధవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేళాకు సంబంధించి పలు వివరాలను పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సైబర్ నేరాల బాధితులకి రీఫండ్ మేళా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. చట్టపరమైన ప్రక్రియ ద్వారా సైబర్ క్రైమ్ కేసులలో హోల్డ్/ఫ్రీజ్ అయిన అమౌంట్స్ ని సైబర్ మోసాలకు గురైన 1,240 మంది బాధితులకి రూ.22.47 కోట్ల రీఫండ్ అందజేశామని చెప్పారు. బ్యాంకులు, సంబంధిత సంస్థలతో సమన్వయం సాధించడం ద్వారా సైబర్ మోసాలకు గురైన 1,240 మంది బాధితులకు మొత్తం రూ. 22,47,54,369 లను రీఫండ్ చేయడం జరిగిందన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిక రీఫండ్ చేసిన పోలీస్ కమిషనరేట్‌గా విశాఖపట్నం సిటీ కమిషనరేట్‌గా నిలిచిందని తెలియజేశారు. సైబర్ నేరాలపై చర్యల్లో భాగంగా ఇప్పటివరకు మొత్తం 558 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని, ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ కేసులులో 470 మందిని, , సోషల్ మీడియా సంబంధిత కేసులులో 88 మందిని అరెస్ట్ చేసామని చెప్పారు. లోన్ యాప్ మోసాలపై చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా సుమారు రూ.60 లక్షల విలువైన క్రిప్టోకరెన్సీ స్వాధీనం చేసుకుని, కోర్టు ఆదేశాల మేరకు రూ.57,24,349.64 ల మొత్తాన్ని 126 మంది బాధితులకు చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. 2019--2023 కు సంబంధించి రూ.1,10,54,183లు, 2024 కు సంబంధించి రూ.3,75,56,655లు, 2025 కు సంబంధించి రూ.12,63,01,520లు, 2026 (ప్రస్తుతం వరకు) రూ.4,98,42,011లు బాధితులకు అందజేయడం జరిగింది అన్నారు. ఈ విధంగా మొత్తం రూ.22.47 కోట్లను సైబర్ మోసాల బాధితులకు తిరిగి అందజేయడం జరిగిందన్నారు. మిగతా బాధితుల విషయంలో కూడా సంబంధిత బ్యాంకులను సంప్రదించి, ఇంకా హోల్డ్‌లో ఉన్న నిధులను వారికి తిరిగి అందజేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రోజురోజుకి సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ప్రజలలో ఎంతో అవగాహన కల్పిస్తున్న కూడా ప్రజలు ఇంకా, ఇంకా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతూ ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలని అరికట్టడానికి, వాటి మూలాలను ఛేదించడానికి సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరస్తులు వివిధ కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ స్కామ్, ఇన్వెస్ట్మెంట్ / ట్రేడింగ్ యాప్ మోసాలు, ఏపీకే / రిమోట్ యాక్సెస్ / స్క్రీన్ షేరింగ్ మోసాలు,లోన్ యాప్ వేధింపులు, దోపిడీ, సోషల్ మీడియా ఇంపర్సనేషన్, అకౌంట్ టేకోవర్, ఆన్‌లైన్ బెట్టింగ్/గ్యాంబ్లింగ్ మోసాలు, క్రిప్టోకరెన్సీ ఆధారిత డబ్బు మళ్లింపు వంటి నేరాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింకులు, యాప్‌లను నమ్మవద్దని సూచించారు. ఎవరైనా సరే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే, గోల్డెన్ అవర్ లో 1930 కి కాల్ చేసిగాని లేదా వెబ్ సైట్ లో రిపోర్ట్ చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బులని తిరిగి తెచ్చుకోవచ్చని పేర్కొన్నారు. ఆలస్యం చేసినచో ఆ పోగొట్టుకున్న అమౌంట్ మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్ లోకి సైబర్ నేరస్తులు ట్రాన్స్ఫర్ చేయడం జరుగుతుందన్నారు. తరువాత అది వివిధ దేశాలకు క్రిప్తో కరెన్సీ గా వెళ్ళిపోవడం జరుగుతుందని చెప్పారు. అందువల్లన అక్కడ నుంచి వెనక్కి తెచ్చుకోవడం అనేది అసాధ్యంగా మారుతుందని పేర్కొన్నారు. ఏటువంటి సైబర్ క్రైమ్ ఫిర్యాదుకైనా 1930 కి కాల్ చేయండి లేదా వెబ్ సైట్ లో రిపోర్ట్ చేయ్యవచ్చని వెల్లడించారు. ప్రజలు ఎవ్వరూ తెలియని ఫోన్ నెంబర్ నుండి ఫోన్ వచ్చి ఫెడెక్స్ లో మీ పేరు మీద కొరియర్ బుక్ అయ్యిందని చెబితే నమ్మవద్దన్నారు. అలానే ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీ పేరు, ఆదార్ మీద ఫోన్ నెంబర్ రిజిస్టర్ అయి ఉందని అంటే నమ్మవద్దన్నారు. అలాగే క్రెడిట్ కార్డు బిల్ పేమెంట్ అని ఫేక్ నెంబర్ తో ఫోన్ వస్తే నమ్మవద్దని చెప్పారు. పార్సెల్ లో చట్టవిరుద్ధ వస్తువులు, మాదక ద్రవ్యాలు ఉన్నాయని, మిమ్మల్ని ఆన్లైన్ లో ఇన్వెస్టిగేషన్ చేయాలి స్కైప్, వాట్సాప్ లేదా ఇతర మాధ్యమాలలో వీడియో కాల్ చేయమని చెబితే చేయవద్దన్నారు. మీ ఎకౌంటులో మని లాండరింగ్ జరుగుతుందని, ఆర్.బి.ఐ తో వెరిఫై చేయాలని చెప్పి, మీ బ్యాంకులో ఉన్నా డబ్బులను వారి ఎకౌంటు కు డబ్బులు ట్రాన్స్ఫర్ చేయమని చెబితే చేయవద్దని సిపి హెచ్చరించారు.





# సూర్య అనకాపల్లి జిల్లా

## కేజీబీవీల్లో ప్రవేశాలకు అన్ లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**– జిల్లాలో 20 విద్యాలయాలలో 6, 11వ తరగతులలో 1600 సీట్లు – ఈనెల 12 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేయాలి – డీఈఓ అప్పారావు నాయుడు**



**అనకాపల్లి, మార్చి 11, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో గల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు రాష్ట్ర పదక సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అమరావతి ప్రకటన విడుదల చేసి ఉన్నారు. సదరు ప్రకటన ప్రకారం అనకాపల్లి జిల్లాలో గల 20 టైప్ –3 కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలలో 6, 11 తరగతిలో ప్రవేశాలతో పాటు 7,8,9,10, 12 తరగతులలో ఖాళీలను కూడా భర్తీ చేయుటకు ఈనెల తేదీ 12 నుండి ఏప్రీల్ 01 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నామన్నారు. అనకాపల్లి జిల్లాలో 20 విద్యాలయాలలో 6, 11వ తరగతులలో 1600 సీట్లకు ప్రవేశాలు, 7, 8, 9, 10, 12 వ తరగతులలో ఖాళీలకు దరఖాస్తులు కోరబడుచున్నవని అన్నారు. కావున అనాధలు, బడి బయట బాలికలు, డ్రాపౌట్లు, దారిద్ర రేఖకు దిగువ ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వలస కార్మికులు, తల్లిదండ్రుల్లో ఒకరే ఉన్నవారు అర్హులని, అటువంటి వారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని వివరించారు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,20,000/-, పట్టణ ప్రాంతాల్లో రూ.1,44,000/- ఉన్నవారు మాత్రమే అర్హులని తెలియజేయుచున్నారు. అర్హులైన బాలికలు కేజీబీవీ లలో దరఖాస్తు చేసుకునేందుకు గాను బాలికలతో పాటు తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలు, స్టడీ సర్టిఫికేట్, ఒక పాస్ పోర్ట్ ఫోటోతో పాటు ఫోన్ నెంబర్ ఉంటే దరఖాస్తు చేసుకొనవచ్చునని లేదా దగ్గరలో ఉన్న కేజీబీవీకి వెళ్లినా దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేస్తారని అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం, జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేయుచు అర్హులైన బాలికలు ఈనెల 12 నుండి ఏప్రిల్ 11 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొవాలని కోరారు. ఈ విషయమై ఏమైనా సందేహాలుంటే సమగ్ర శిక్ష అనకాపల్లి వారి కార్యాలయంలో ఈ నంబరు 9550784829 ను సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.

## చివర ఆయకట్టు వరకు సాగునీరు అందించడానికి కాలువలు అభివృద్ధి

**– ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ రాజు**



రావికమతం మార్చి 11 మేజర్ న్యూస్: పెద్దేరు రిజర్వాయర్ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కాలువలను సిమెంట్ కాలువలుగా అభివృద్ధి పరుస్తున్నామని చోడవరం ఎమ్మెల్యే కేజీఎస్ ఎన్ రాజు తెలిపారు. మట్టి కాలువలను సిమెంట్ కాలువలుగా అభివృద్ధిపరిచేందుకు మంజూరైన 29 కోట్ల నిధులతో చేపట్టబోయే పనులుకు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దేరు రిజర్వాయర్ నుంచి బుచ్చయ్యపేట మండలం గున్నెంపుడి వరకు ఉన్న మట్టి కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందలేదని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించమన్నారు. సాధ్యమని ఇంతవరకు క్రరీ చేతులకు ముందే ఈ పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోమటి శంకర్రావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన్న కొండనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీసీబీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, మార్చ్ 11, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు (ఏపీపీసీబీ), జోనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో పామ్ బీచ్ హోటల్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ణి అపరంజి కొరటి, గౌరవ అతిథిగా విశాఖపట్నంలో ఏపీపీసీబీ జోనల్ జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎస్. శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి ఈ ఈ శివశంకర్ నాయక్ మాట్లాడుతూ, ఏపీపీసీబీ లో మహిళల నిర్వహిస్తున్న విధులను గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని 13 ప్రాంతీయ కార్యాలయాలలో ఆరు మహిళా అధికారులే నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. మరియు విశాఖపట్నంలోని జోనల్ ఆఫీస్ పరిధిలోని ఐదు ప్రాంతీయ కార్యాలయాలలో మూడు మహిళలే ప్రధాన అధికారిగా ఉన్నారని అన్నారు. ఇవి నాయకత్వ స్థానాల్లో మహిళల పాత్రను సమానత్వాన్ని ప్రతిబింబిస్తాయనీ అన్నారు. మరో ముఖ్య అతిథి ఐఏఎస్ రోషిణి అపరంజి కొరటి మాట్లాడుతూ ప్రపంచాన్ని మహిళలకు మెరుగైన ప్రదేశంగా మార్చడానికి మహిళలు కృషి చేయాలని ప్రోత్సహించారు .మరియు పని ప్రదేశంలో స్త్రీ



అనే కారణంతో ఎటువంటి సాకులు ఉండకూడదని, మహిళలు ఒకరినొకరు మద్దతు ఇచ్చి ప్రోత్సహించాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జోనల్ ఆఫీస్ పరిధిలోని అన్ని ప్రాంతీయ కార్యాలయాల నుండి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. విశాఖపట్నం జోనల్ ఆఫీస్ పర్యావరణ ఇంజనీర్ జి. కరుణ రేఖ ధన్యవాదాలతో కార్యక్రమం ముగించారు.

## ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా మెగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

**– 35 మోటార్ సైకిల్. కారు స్వాధీనం – గంజాయి పై ఉక్కు పాదం మోపుతాం – డీఎస్పీ శ్రీనివాసరావు**



**నర్సీపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిని సిన్హా ఆదేశాల మేరకు నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆపరేషన్ వజ్రప్రహార్లో భాగంగా నర్సీపట్నం టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నీలంపేట, అయ్యన్నకాలనీలో బుధవారం ఉదయం మెగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్, రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ., ఎస్సైలు, ఉమామహేశ్వరరావు. రమేష్. రాజారావు. ఈగల్ టీం, స్పెషల్ పార్టీ మొత్తం 84 మంది ఈ సెర్చ్ ఆపరేషన్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాట్ స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళు ,, ఖాళీ భవనాలు, బస్ స్టాండ్లు, పాడుబడిన ఇళ్లు, ఇతర అనుమానస్పద ప్రదేశాలలో, పాత గంజాయి, నార్కోటిక్ కేసులలో ఉన్న ముద్దాయిలను పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లో భాగంగా మొత్తం 10 మంది పోలీసు అధికారులు, 74 మంది పోలీస్ సిబ్బంది మొత్తం 200 ఇళ్లను, 250 మంది వ్యక్తులను, 100 వాహనాలను, ఆ ప్రాంతాల్లో ఐదుగురు గంజాయి షీట్ హోల్డర్స్ ఇళ్లను కూడా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎటువంటి రికార్డులు లేని మొత్తం 35 మోటారు సైకిల్ను, ఒక కారును స్వాదీనం చేసుకున్నారు. ఇందులో భాగంగా మాకవరపాలెం పోలీస్ స్టేషన్కి చెందిన 370 కేజీల గంజాయి కేసులో ఉన్న పరారీలో ఉన్న ముద్దాయి నీలంపేట శివారులో పాకలో ఉండగా తనిఖీలో పట్టుబడ్డాడు. సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్లో పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తు నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబరు 1972, 100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ చేశారు.

## ప్రకాష్ విద్యా సంస్థలను సందర్శించిన మాజీ చీఫ్ సెక్రెటరీ ఎల్.వి.సుబ్రమణ్యం ఐఏఎస్

**పాయకరావుపేట, మార్చ్ 11, మేజర్‌న్యూస్:** ప్రకాష్ విద్యా సంస్థలను మాజీ చీఫ్ సెక్రెటరీ ఎల్.వి.సుబ్రమణ్యం, ఐఏఎస్ (రిటైర్డ్) మరియు భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి భాగవతుల శ్రీరామమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా వీరు శ్రీ ప్రకాష్ లో వివిధ విభాగాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించి విద్యార్థులకు తగు సూచనలు చేశారు.శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు ఉన్న ఆయుర్వేద చికిత్సాలయం, డైరీ ఫార్మ్,స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులచే నిర్వహించబడుతున్న బయో గ్యాస్,సేంద్రీయ వ్యవసాయం,పుట్టగొడుగుల పెంపకం,హైడ్రో పోనిక్స్, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్,బేకరీ తదితర విభాగాలను పరిశీలించి విద్యార్థులకు వారి భవిష్యత్ కి సంబంధించి వివిధ రంగాలలో ఎలా రాణించాలో తెలిపారు. చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధి మెరుగుపరచుకునే విధంగా ఇస్తున్న శిక్షణ ప్రశంసనీయమన్నారు.వీరికి శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు,సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్,స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥ ఎ.ఆర్.కె రెడ్డి తదితరులు సంస్థ నందు జరుగుతున్న వివిధ ప్రాజెక్ట్ ల పనితీరు, పురోగతిని వివరించారు.






## రెండో రోజు కొనసాగిన ఏసీబీ తనిఖీలు





**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో రెండో రోజు కూడా ఏసీబీ తనిఖీలు కొనసాగాయి. ఏసీబీ డీఎస్పీ రమ్య ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు . టౌన్ ప్లానింగ్ సెక్రటరీలతోపాటు లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్‌టిపి)ను విచారించారు. భవన నిర్మాణ ప్లాన్లు మంజూరులో అనుమానం ఉన్న భవనాలను పరిశీలించారు.

## శిథిలావస్థలో వసతి గృహాలు

**– వసతి గృహాలను ఎత్తివేయడంతో ఫర్నిచర్ చోరీ**



**పూసపాటిరేగ, మార్చి 11 (మేజర్ న్యూస్) :** మండలంలోని కుమిలి గ్రామానికి చెందిన బిసి ఎస్సి వసతి గృహాలు శిథిలావస్తులోకి చేరుకున్నాయి. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అప్పట్లో బలవంతులను నిర్మించడమే కాకుండా విలువైన ఫర్నిచర్‌ని కూడా ఏర్పాటు చేశారు. ఇదే ప్రాంగణంలో విలువైన వృక్ష సంపద కూడా ఉండేది. అయితే వసతగృహాలకు విద్యార్థుల కొరత వెంటాడడంతో రెండు వసతి గృహాలను కొన్నేళ్ళ కిందట ఎత్తివేశారు. దీనితో వసతి గృహాలలో ఉన్న ఫ్యాన్లు, ద్వారబంధాలు, గేట్లు వంటి విలువైన సామాగ్రిని చోరీకి గురయ్యాయి. చివరికి వసతి గృహాల ప్రాంగణంలో పచ్చదనం కోసం 35 ఏళ్ల నాటి కిందట నాటిన మొక్కలను కూడా భారీ వృక్షాలుగా పెరిగినప్పటికీ వాటిని సైతం వన సంపద విధ్వంసం తప్పడం లేదు. ఇంత జరుగుతున్నా వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికార సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం.

## నందిగాం ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ డే



**తెర్లాం మార్చి 11 (మేజర్ న్యూస్) :** మండలంలో గల నందిగాం ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమం బుధవారం విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆహ్వానం మేరకు సామాజిక కార్యకర్త జనసేన పార్టీ మండల అధ్యక్షులు మరడాన రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల లో జరగనున్న పదోతరగతి పరీక్షల్లో ప్రతీ విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పదోతరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం పొంది ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన వారికి 5000 వేల రూపాయలు ప్రోత్సాహాన్ని ప్రకటించారు. అనంతరం పదోతరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్లాంక్ మరియు కిట్లు అందజేశారు. అలాగే స్కూలో పని చేసిన నాల్గో తరగతి ఉద్యోగులను ఘనంగా సన్మానించి సత్కరించారు. చివరిగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఆలదిబెస్ట్ చెప్పారు. కార్య క్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీకొన్న లారీ.. 25 మందికి గాయాలు







**రామభద్రపురం, మార్చి 11 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ, బస్సు ఢీకొని బస్సులో ఉన్న సుమారు 25 మందికి గాయాలు తగిలాయి. పార్వతీపురం నుంచి సాలూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు విజయనగరం నుంచి పార్వతీపురంవెళుతున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 25 మందికి గాయాలు తగిలాయి. వీరిలో కొంతమందికి తీవ్ర గాయాలు కావడంతో బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొంతమంది స్వచ్చందంగా రామభద్రపురం, బొబ్బిలి ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేసుకున్నారు. అయితే ఈ ప్రమాదానికి ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమేనని ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు రామభద్రపురం కొట్టక్కి గ్రామానికి చెందిన గులిపల్లి ఎర్రమ్మ, బలిజిపేట మండలం బర్లి గ్రామానికి చెందిన ఇజ్జాడ గౌరమ్మ, బొబ్బిలి మండలం నారసింహునిపేటకు చెందిన పి.నాగరాజు, ఎం.బూర్జివలసకు చెందిన గేదెల దాడమ్మ, బొబ్బిలి పట్టణం దేవర వీధికి చెందిన ఆలమూరి యోగిత, సీతానగరం మండలం అంటివలస గ్రామానికి చెందిన పాలకొండ తిర పతి, రామభద్రపురం మండలంపాడివానివలస గ్రామానికి చెందిన నెక్కల గౌతమి తదితర సుమారు 25 మందికి బలమైన గాయాలు తగిలాయి. ఈ ప్రమాదంలో జరగడంతో బస్సులో ఉన్నవారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వీరిలోని కొంతమందికి తీవ్ర గాయాలు తగలడంతో విజయనగరం ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని బొబ్బిలి రూరల్ సీఐ ఎస్.శ్రీనివాస్ పరిశీలించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన వల్ల రెండువైపులా ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం జరిగింది. పోలీసులు స్పందించి ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు. ఈ ప్రమాదంలో బస్సు నుజ్జునుజ్జు అయిపోవడంతో క్రేన్ సహాయంతో జాతీయ రహదారిపై ఉన్న బస్సును వేరే ప్రదేశానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే :** రామభద్రపురంలో జరిగిన లారీ, బస్సు డీకొన్న ప్రమాదంలో గాయపడిన వారిని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన బాడంగి సీహెచ్‌సీకి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. వీరందరికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు.

**మానవత్సం చూపిన ఎస్ఐ ప్రసాదరావు :** మండల కేంద్రంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామభద్రపురం ఎస్ఐ వెలమల ప్రసాదరావు మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి చేర ఎకొని గాయపడిన వారిని తన పోలీసు వాహనంలో బాడంగి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కొంత మంది 108 వాహనానికి ఫోన్ చేశారు. అయినప్పటికీ ఆ వాహనం రావడం కొద్దిగా ఆలస్యం కావడంతో వెంటనే తన జీపులో తీవ్రంగా గాయపడిన వ్యక్తులను హుటాహుటిన రామభద్రపురం ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం బాడంగి సీహెచ్సీకి తరలిం చారు. రక్తపు మడుగులో ఉన్న వారిని ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్యం చేయించడానికి విధి ధర్మాన్ని పాటించిన ఎస్ఐను పలువురు అభినందించారు.

## అరచేతులోనే స్టేట్ బ్యాంకు సేవలకు శ్రీకారం

**– సిఎస్‌పిల ఆధ్వర్యంలో విస్తృత నమోదులు – గడువులోగా టార్గెట్ పూర్తిచేసిన వారికి అవార్డులు**

**– బొబ్బిలి రీజినల్ మేనేజర్ సాహూ**



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** భారతీయ స్టేట్ బ్యాంకు ఖాతాదారుల సేవలకు అగ్రతాంబూలం ఇస్తుందని దీనిలో భాగంగానే అరచేతులోనే బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తెచ్చిందని బొబ్బిలి రీజినల్ మేనేజర్ బి బి సాహు తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మొబైల్ వినియోగం బాగా పెరిగిందని దీనిని దృష్టిలో పెట్టుకొని తమ బ్యాంకు ఖాతాదారులకు మొబైల్ ద్వారా విస్తృత సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. కాలాన్ని సద్వియోగం చేసుకొని బ్యాంకు కు రాకుండా అరచేతిలో ఉన్న మొబైల్ ద్వారా ఖాతాలో బ్యాలెన్స్, మినీస్టేట్మెంట్, అకౌంట్ స్టేట్మెంట్,డెబిట్ కార్డ్,చెక్ బుక్ రిక్వెస్ట్, ఫారం 15 జిహెచ్ వంటి అనేక సదుపాయాలు సులభంగా పొందేందుకు రూపొందించారన్నారు. దీన్ని పొందేందుకు మొబైల్ ఉన్న ప్రతీవక్కరూ హాయ్ అని 90226690226 అనే నంబర్‌కు వాట్స్ అప్ చేస్తే వెంటనే ఈ యాప్ డౌన్ లోన్ అయ్యి ఆ క్షణం నుంచే సౌకర్యాలు సులభంగా పొందేందుకు ఉపకరిస్తుందన్నారు.

అలాగే సంవత్సరానికి 3వేలు సాధారణ బీమా ప్రీమియంగా చెల్లిస్తే ప్రమాద మరణాలకు 60 లక్షలు వరకు నామినీకి చెల్లించే అవకాశం ఎస్బిఐ ఖాతాదారులకు ఉందన్నారు. ఇటువంటి అన్ని పథకాలను బ్యాంకు బ్రాంచిలతో పాటు స్టేట్ బ్యాంకు ఆదీనంలో నడపబడుతున్న సేవా కేంద్రాల్లో సి ఎస్ పి లు కూడా చేసేందుకు టార్గెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా ఇవ్వబడిన టార్గెట్లు ఫిబ్రవరి 28 లోగా అధికంగా నమోదు చేసిన ముగ్గురు తమ క్లస్టర్ లో గుర్తించబడ్డారని వారికి ఈ సందర్భంగా ఫెలిసిటేషన్ చేస్తున్నామన్నారు. వీరిని స్పూర్తిగా తీసుకుని అన్ని కేంద్రాల్లో అధికంగా నమోదు జరగాలన్నారు. అనంతరం గుర్తించబడిన సి ఎస్ పి లు సత్యారావు పట్నాయక్ (రామభద్రపురం) సురేష్ (బాడంగి) లక్ష్మణరావు (సాలూరు) లని సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఐ సి మేనేజర్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో స్విగ్గి-జొమాటో సేవలకు బ్రేక్..!!

**- మరో రెండు రోజుల్లో ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లకు హోటళ్ల బంద్ - ఇరాన్ యుద్ధ ప్రభావం, గ్యాస్ కొరతతో హోటల్ రంగం కుదేలు - రెండు రోజుల్లో స్విగ్గి, జొమాటో ఆర్డర్లకు బంద్ - గ్యాస్ కొరతతో హోటల్ రంగం ఆందోళన - ముందుగా డిస్కౌంట్లకు బ్రేక్ - తరువాత యాప్ ఆర్డర్ల నిలిపివేత - ప్రతి సోమవారం హోటళ్లు బంద్ ప్రతిపాదన -విశాఖ తో సహా రాష్ట్రవ్యాప్తంగా ఏపీ హోటల్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం**

**విశాఖ సిటీ, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ పరిణామాలు, గ్యాస్ సరఫరా సమస్యల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో హోటల్ రంగం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల్లో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సేవలను నిలిపివేయాలని హోటల్ యజమానులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా స్విగి మరియు జోమోటో ద్వారా వచ్చే ఆర్డర్లను స్వీకరించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు హోటల్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నిర్ణయం విశాఖ సహా రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం మధ్యప్రాచ్య ప్రాంతంలో, ముఖ్యంగా ఇరాన్ పరిణామాల ప్రభావంతో గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. గ్యాస్ కొరతతో పాటు పెరుగుతున్న ధరలు హోటళ్ల నిర్వహణపై భారీ భారం మోపుతున్నాయని హోటల్ యజమానులు చెబుతున్నారు. విశాఖపట్నంలో ఇప్పటికే పలువురు హోటల్ యజమానులు సమావేశమై పరిస్థితిపై చర్చించినట్లు సమాచారం. ఆన్‌లైన్ ఫుడ్ యాప్‌ల అధిక కమిషన్లు, భారీ డిస్కౌంట్లు, పెరిగిన ముడి సరుకు ధరలు కలిసి హోటల్ వ్యాపారాన్ని నష్టాల్లోకి నెడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హోటల్ యజమానులు దశలవారీగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మొదటగా ఆన్‌లైన్ ఫుడ్ యాప్‌లలో ఇచ్చే డిస్కౌంట్లను నిలిపివేయాలని నిర్ణయించారు. పరిస్థితి మారకపోతే రెండు రోజుల్లో స్విగ్గి, జొమాటో ద్వారా వచ్చే ఆర్డర్లను పూర్తిగా నిలిపివేయాలని భావిస్తున్నారు. ఇక గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సోమవారం హోటళ్లు బంద్ చేయాలనే ప్రతిపాదన కూడా హోటల్ యజమానుల మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. విశాఖపట్నంలో హోటల్ రంగం పెద్ద ఎత్తున కార్యకలాపాలు నిర్వహిస్తుండటంతో ఈ నిర్ణయం అమల్లోకి వస్తే ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లపై ప్రభావం పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.దీనితో అత్యవసర ఆహారం కు ఇబ్బందులు తప్పవు.

# ఎట్టకేలకు సీపీ హామీతో పరిష్కారం..!

**- సిపి చొరవతో ప్రియుడి దాడి కేసులో పురోగతికి అడుగులు - ఆందపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**- నాలుగు రోజులు గా న్యాయం చేయాలంటూ బాధితుల ఆందోళన - ఇటీవలే సీపీకి ఫిర్యాదు - బాధితుల కోరిక మేరకు విచారణ అధికారి మార్పు - విచారణ అధికారిగా పద్మనాభం సీఐ శ్రీధర్ - దీనితో ఆందోళన విరమించిన బాధితులు - శరవేగంగా సాగుతున్న విచారణ - సిపి హామీతో బాధితుల సంతృప్తి**

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**

ప్రేమ వ్యవహారంలో ప్రియుడి పై జరిగిన దాడి కేసులో న్యాయం జరగలేదంటూ బాధితులు సిపిని ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో ఈ కేసు మరో మలుపు తిరిగింది. ఆనందపురం మండలం చందక పంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న తాడ్డి సాయి అనే యువకుడు పై శనివారం రాత్రి పాలవలస గ్రామంలో దాడి జరిగింది.అతని ప్రియురాలు మెసేజ్ చేసిన తర్వాత ఆమె కలవడానికి వెళ్లి తీవ్రంగా గాయపడి హస్పటల్ పాలయ్యాడు. ఇంటి నుంచి రాత్రి 11 గంటలకు వెళ్లిన ఆ యువకుడు ఆ తెల్లవారుజామున మూడు గంటల సమయంలో గాయపడటంతో అతనిని కేజీహెచ్ కి తరలించామని ఆ యువతీ కుటుంబ సభ్యులు ఫోన్ చేసి తెలియజేశారు. ఆ యువకుని కుటుంబ సభ్యులు కేజీహెచ్ కు వెళ్లడం, అతని పరిస్థితి విషమంగా మారడంతో మెడికవర్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఆ యువకుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు స్పందించి కేసు నమోదు చేయడం జరిగింది. అయితే అతను తీవ్రంగా గాయపడి ప్రాణపాయ పరిస్థితిలో ఉండటంతో, ఇది అతనిని హత్య చేసేందుకు ఆ యువతి కుటుంబ సభ్యులు పన్నిన కుట్ర అంటూ ఆ యువకుడి కుటుంబ సభ్యులు పోలీసులకు తెలియజేయడం జరిగింది. అయితే ఈ కేసు విచారణ నత్తనడకన సాగడంతో ఆ యువకుడు కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నుంచి మంగళవారం వరకు నిరవధికంగా ఆనందపురం పోలీస్ స్టేషన్ వద్ద ఆ యువకుడు తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సాయిని ఆ యువతి కుటుంబ సభ్యులే దాడి చేశారని, అతని పూర్తిగా కోమాలో ఉన్నాడని, ఈ పరిస్థితికి కారణం ఆ యువతి కుటుంబ సభ్యులు అంటూ ఆరోపించారు. ఈ కేసుకు సంబంధించి వారు పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ని కలిసి ఫిర్యాదు చేశారు. జరిగిన విషయం అంతా చెబుతూ, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.దీంతో స్పందించిన సిపి తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. హామీ ఇవ్వడమే కాదు, సిపి హామీని కూడా నిలబెట్టుకున్నారు. ఈ కేసు ప్రస్తుతం ఆనందపురం సిఐ విచారణ చేస్తున్నారు. అయితే సిపి ఈ కేసు ను పద్మనాభం సిఐకు అప్పగించారు. ఈ కేసు విచారణ అధికారిని సిపి మార్పు చేయడంతో సాయి కుటుంబ సభ్యులు గత నాలుగు రోజులుగా ఆనందపురం స్టేషన్ వద్ద చేస్తున్న ఆందోళన విరమించారు. సిపి తమకు హామీ ఇవ్వడమే కాదు, దానిని నిలబెట్టుకున్నారంటూ సాయి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కొత్త విచారణ అధికారి తో తమకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు.

**- మీకు నేను ఉన్నాను..**

బాధితులకు న్యాయం జరిగే దిశగా సిపి తీసుకున్న చర్యలపై బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీసీపీ మణికంఠ నేతృత్వంలో నార్త్ ఏసీపీ అప్పలరాజు సారథ్యం పద్మనాభం సీఐ సిహెచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగునుండటంతో ఉండడంతో తమకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. నాలుగు రోజులు గా స్టేషన్ ముందు న్యాయం కోసం కూర్చున్న తమకు సీపీ ఇచ్చిన నమ్మకం నిలబెట్టిందని అంటున్నారు. నాలుగు రోజులు గా స్టేషన్ ముందే బైఠాయించిన బాధితులు, ఇన్స్పెక్టర్ శ్రీధర్ మాట్లాడేసరికి బాధితుల్లో బలమైన నమ్మకం కుదురింది. దీనితో నాలుగు రోజులు గా గందరగోళం గా మారిన స్టేషన్ ఒక్కసారిగా నిర్మానుష్యంగా మారిపోయింది.వాస్తవానికి ప్రమాదం తో పడిపోయాడో లేదా నిజంగా అనుమానితులు కొట్టి పడేసారా తెలియదు కాని,ఇలాంటి సున్నితమైన విషయాన్ని బాధితులకు చెప్పే రీతిలో చెప్పకపోవడంతో ఇంత పెద్ద చర్చకు దారితీసింది. అసలు బాధితుడు మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అతను మాట్లాడే విధంగా కొలుకుంటే అసలు ఏమి జరిగిందో తెలుస్తోంది. ఆ విషయాన్ని కూడా బాధిత కుటుంబాలకు ఆనందపురం సీఐ చెప్పలేకపోవడంతో, ఈ సమస్య వచ్చినట్లు తెలుస్తోంది... ఒకపక్క. మీడియా కథనాలు రాసిన వాళ్ళ పై బురదజల్లడం అలాగే వారి కోసం మఫ్టీ లో పెట్టిన సిబ్బందితో విచారణ చేయడం బెదిరించడం చేశారు. వాస్తవానికి పత్రికలు ఎప్పుడు అన్యాయం ఎవరికి జరిగినా దాని పక్కన ఫోర్త్ ఫిల్లర్ గా ఉంటుంది..రాసే కథనాలు పై కక్షసాధింపు అంటూ పత్రిక స్వేచ్ఛ కు పని చేసే వ్యక్తులకు కించపరిచి విధంగా ప్రవర్తించారు. అలాగే బాధితులకు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఏమి తెలియని బాధిత తల్లిదండ్రుల్లో భయానికి వాతావరణం సృష్టించారు.

**- సిపి చొరవతో కీలక మలుపు..**

ఎట్టకేలకు సీపీ శంఖబత్ర బాగ్చి సరికొత్త వ్యూహం తో నాలుగు రోజుల గోడవను ఒక్కసారిగా నిశబ్దం చేసేసారు. దీనితో విచారణ దూకుడు పెరిగింది. ఈ కేసు నుంచి ఆనందపురం సిఐని తప్పించి, పద్మనాభం సిఐని విచారణ అధికారిగా సిపి నియమించడం జరిగింది. అంతేకాదు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు అనుమానుతులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పద్మనాభం సిఐ రాకతో విచారణ వేగవంతంగా జరుగుతుంది. పోలీస్ స్టేషన్లలో న్యాయం దక్కని వాళ్లు సిపిని ఆశ్రయించి తమ, సమస్యను చెప్పుకుంటే తక్షణమే అది పరిష్కారం అయ్యేలా సిపి చర్యలు తీసుకుంటారనేది మరొకసారి రుజువయ్యింది. దీనికి ఉదాహరణ ఈ కేసు అని చెప్పవచ్చు.

# గ్యాస్ బండ గండం..!

**- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన - బుక్ చేసినా సిలిండర్ రాక ఆలస్యం... - స్పందించని కస్టమర్ కేర్ - ఇబ్బందులు పడుతున్న గృహిణులు**

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్ దేశంలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల ప్రభావం గ్యాస్ సరఫరాపై పడే అవకాశముందని వినియోగదారులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల డెలివరీ ఆలస్యం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విశాఖపట్నం నగరంలోని పలు కాలనీల్లో గ్యాస్ సిలిండర్ బుక్ చేసినప్పటికీ రోజుల తరబడి డెలివరీ జరగడం లేదని వినియోగదారులు అంటున్నారు. సాధారణంగా బుకింగ్ చేసిన తర్వాత కొద్ది రోజుల్లోనే సిలిండర్ అందాల్సి ఉండగా, ప్రస్తుతం ఆలస్యం కావడంతో గృహిణులు రోజువారీ వంట పనులు నిర్వహించడంలో ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. సమస్యపై వివరాలు తెలుసుకోవడానికి కస్టమర్ కేర్ నంబర్లకు ఫోన్ చేసినా సరైన స్పందన లభించడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిసార్లు కాల్ కనెక్ట్ కాకపోవడం, కనెక్ట్ అయినా స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. గ్యాస్ లేకపోవడంతో కొందరు కుటుంబాలు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ స్టౌలు, ఇండక్షన్ పరికరాలను వినియోగించాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. అయితే అందరికీ అవి అందుబాటులో లేకపోవడంతో సమస్య మరింత తీవ్రంగా మారుతోందని గృహిణులు అంటున్నారు. ఈ నేపథ్యంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను సమీక్షించి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సరఫరాలో ఆలస్యం జరిగితే ముందుగానే సమాచారం ఇవ్వాలని కూడా కోరుతున్నారు.

**- బ్లాక్ లో గ్యాస్ జోరు..!!**

ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఆలస్యం నేపథ్యంలో విశాఖలో బ్లాక్ మార్కెట్ జోరు పెరిగిందనే ప ఆరోపణలు వినిపిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో, ముఖ్యంగా ఇరాన్ దేశంలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ సరఫరా వ్యవస్థపై ప్రభావం పడుతుందనే ఆందోళన మధ్య, కొందరు దళారులు ఈ పరిస్థితిని లాభంగా మార్చుకుంటున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నప్పటికీ రోజులు గడిచినా డెలివరీ జరగడం లేదని వినియోగదారులు అంటున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకొని కొందరు వ్యక్తులు సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ ధర కంటే వందల రూపాయలు ఎక్కువ తీసుకుని సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత సాధారణంగా కొన్ని రోజుల్లో సిలిండర్ అందాల్సి ఉండగా, ప్రస్తుతం ఆలస్యం కావడంతో గృహిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. రోజువారీ వంట పనులు నిర్వహించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు చెబుతున్నారు.

## ఫ్లాష్మాబ్ వేడుకలో అవంతి కళాశాల యువత కేరింత



**భీమిలి, మార్చి 11, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవెన్సిస్ 2026 పేరుతో ఈనెల 13, 14 వ తేదీలలో రెండు రోజులు పాటు యువజనోత్సవాలు కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైజాగ్ ఆర్కే బీచ్ లో కళాశాల విద్యార్థులు బుధవారము నాడు అలాగే గురువారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కేరింతలతో, సంగీత నృత్యాలతో ఫ్లాస్మాబ్ వేడుకలను వీనుల విందుగా, కన్నుల పండుగగా, అద్భుతంగా నిర్వహించి యూత్ ఫెస్ట్ ప్రచారమును తెలియపరిచినారు. ఈ యువజనోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వివిధ క్రీడాంశాలు అయినటువంటి బాస్కెట్ బాల్, కబడ్డీ, వాలీబాల్, కోకో, క్రికెట్, త్రోబాల్, చెస్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, యోగా, కరాటే, స్లో బైక్ రేస్, ట్రెజరీ హంట్, పాటలు పోటీలు, సోలో నృత్యం, గ్రూప్ డాన్సులు, స్కిట్స్, స్టాండ్ అప్ కామెడీ, స్పాట్ ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ మేకింగ్, ఎడ్వర్టైజ్మెంట్ కాంపిటేషన్, ఆటో ఎక్స్పో, ఈ స్పోర్ట్స్, ఫ్యాషన్ షో, గ్రాఫిటీ కాంపిటేషన్ మూవీ క్విజ్, రాక్ బ్యాండ్, బాడీ బిల్డింగ్ షో, మెమోస్ క్రియేషన్, డిజైన్స్, రాంప్ వాక్ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్స్ డా. ఎ. చంద్రశేఖర్ , ఎస్. విశ్వ ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు తెలిపారు.




# వంట గ్యాస్ ధరల పెంపు దుర్మార్గం...




**నరసన్నపేట మార్చి11 మేజర్ న్యూస్:** మోదీ పాలనలో గ్యాస్, పెట్రోలియం ద్వారా లక్షల కోట్ల అక్రమ వసూళ్లు చేశారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాసరావు అన్నారు. 500 రూపాయలకే వంటగ్యాస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నరసన్నపేట లో బుధవారం కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ వంటగ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమని, పెరిగిన వంట గ్యాస్ ధరల వలన సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్ట పోతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, బొత్స సంతోష్ అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నరసన్నపేట మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో మహిళలంటే అత్యంత గౌరవం అని గొప్పలు చెప్పే నరేంద్ర మోదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున గ్యాస్ ధరలు పెంచడం అన్యాయమని అన్నారు. ఇంటి వాడక సిలిండర్ పై 60 రూపాయలు, దుకాణాలు వాడే సిలిండర్ పై 115 రూపాయలు చొప్పున పెంచడం సరికాదని అన్నారు. ఇంకోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలవలన సామాన్య ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా లక్షల కోట్లు అక్రమంగా వసూలు చేశారని విమర్శించారు. సామాన్య మధ్యతరగతి ప్రజలను గుర్తుపెట్టుకుని వంటగ్యాస్ రూ. 500 కే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నరసన్నపేట మండల కార్యదర్శి ఆర్ అరవింద్, సిపిఐ నాయకులు నెయ్యల నారాయణరావు, లవ కుమార్, భాస్కరరావు, లక్ష్మి, శ్యామ్, వసంతరావు, అచ్చేమ్మ తదితరులు పాల్గొన్నారు

# మహిళల సాధికారతకు జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం



**శ్రీకాకుళం మార్చి 11 మేజర్ న్యూస్** :మహిళల రక్షణ, సాధికారత మరియు అవగాహన పెంపు లక్ష్యంగా జెండర్ రిసోర్స్ సెంటర్‌ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. శ్రీకాకుళం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆత్మరక్షణ, ఆరోగ్య సంరక్షణ, గృహహింస నుండి రక్షణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన వంటి అంశాల్లో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు, పోలీసులకు ఫిర్యాదు చేయుటలో సహాయం, మానసిక ఆందోళనలపై కౌన్సిలింగ్, న్యాయ సహాయం వంటి సేవలు అందించబడతాయని చెప్పారు.అలాగే మహిళలకు తాత్కాలిక ఆశ్రయం లేదా వసతి కల్పించడం, వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా అధికారులతో సంప్రదింపులు జరిపే అవకాశాన్ని కల్పించడం వంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. గృహహింస నిరోధక చట్టంపై అవగాహన కల్పించడం, బాల్య వివాహాలను అరికట్టడం, మహిళలకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మహిళలు ఈ జెండర్ రిసోర్స్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందడంతో పాటు సమాజంలో ధైర్యంగా, స్వయం సమృద్ధిగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు ముకళ్ళ.శ్రీనివాస్, సెర్ప్, డిఆర్డిఏ అధికారులు, మండల మహిళా సమైక్య సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉదయం పార్లమెంట్, సాయంత్రం వర్చువల్ గ్రీవెన్స్



**శ్రీకాకుళం, మార్చి 11, మేజర్‌న్యూస్** : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంగళవారం నాడు వర్చువల్ విధానంలో డిల్లీ నుండి వినతులు స్వీకరించారు. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి.. రెండవ రోజు సెషన్స్ ముగియగానే.. శ్రీకాకుళం లోని తన క్యాంప్ కార్యాలయం కు వర్చువల్ విధానంలో అనుసంధానం అయ్యారు. సాయంత్రం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఓపికగా బాధితుల నుండి వినతులు స్వీకరించి.. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. పార్లమెంట్ సమావేశాలు నడుస్తూ ఉన్నా.. ప్రజాదర్బార్ కార్యక్రమం కొనసాగుతూ ఉండటం పట్ల జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసా



**-చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, మార్చి 11,మేజర్‌న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గంలో పిడుగుపాటుతో మరణించిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ బుధవారం అందజేశారు. ఆమదాలవలస నియోజకవర్గంలో 2022-2023లో పిడుగుపాటు ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు అప్పటి వైసిపి ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా కాలయాపన చేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బాధితులు తరపున ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఎంతో కృషిచేసి బాధితులందరికీ న్యాయం చేసే దిశగా పని చేసి ఒక్కో కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు సహాయంగా ఎక్స్‌గ్రేషియా "నేచురల్ కాలమిటీస్ -- థండర్‌బోల్ట్ డెత్ ఎక్స్‌గ్రేషియా" కింద బాధితులకు అందజేసినట్లు తెలిపారు. బూర్జ మండలం అయ్యవారిపేట కు చెందిన చోడవరపు వెంకట సత్యనారాయణ, సరుబుజ్జిలి మండలం బుడ్డివలస గ్రామానికి చెందిన బురాడ అప్పలనాయుడు, సరుబుజ్జిల మండలం పాలవలస గ్రామానికి చెందిన దాసరి అప్పన్న మరణించిన కుటుంబ సభ్యుల నుంచి అవసరమైన ధృవీకరణలు, వేలిముద్రలు తీసుకుని ఎక్స్‌గ్రేషియా మంజూరు చేశారు. ప్రభుత్వం తరపున అందించే సహాయం బాధిత కుటుంబాలకు నేరుగా వారు అకౌంట్లోనే జమ చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారుల కుటుంబాలు ఎమ్మెల్యే రవికుమార్, మరియు సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ ఉన్నారు.

# ధూమపానం ఆరోగ్యానికి హానికరం




– నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే పై అవగాహన కార్యక్రమం

**రణస్థలం, మార్చి 11, మేజర్ న్యూస్:** రణస్థలం మండలంలోని పిసిని గ్రామంలో నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ధూమపానం మానేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని,ధూమపానం వల్ల ప్రాణాంతక వ్యాధులు వస్తాయని, ధూమపానం మానేస్తే, కుటుంబం మరియు స్నేహితులకు మంచి ఉదాహరణగా ఉంటారు. ధూమపానం వల్ల చుట్టూ ఉన్నవారికి కూడా హాని జరుగుతుందని ధూమపానం మానేయడం వల్ల డబ్బు ఆదా అవుతుంది. ధూమపానం వల్ల వయసు పైబడుతుంది.ధూమపానం మానేయడం వల్ల శ్వాసకోశ వ్యాధులు తగ్గుతాయి.ధూమపానం వల్ల గుండె సంబంధ వ్యాధులు వస్తాయి.ధూమపానం మానేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇలాంటివి పాటించాలి అని సూచించారు ఇందులో భాగంగా నైస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి రవితేజ, ఫీల్డ్ కోఆర్డినేటర్ కిరణ్, మోహన రావు ఫీల్డ్ సూపెర్వైజర్ సాయిరాములు, ఏ ఎన్ ఎం లు పి .రమాదేవి ,ఎమ్ .రాజేశ్వరి, ఓ ఆర్ డబ్ల్యు ,ఎన్ .విజయ పాల్గొన్నారు.




## సబ్బాన శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**సీతానగరం మార్చి 11 మేజర్ న్యూస్ :** మండలం అప్పయ్యపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సబ్బాన శ్రీనివాసరావును ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పరామర్శించారు. శ్రీనివాసరావు భార్య శైలజ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం ఆ గ్రామానికి వెళ్లి శ్రీనివాసరావును కలిసి శైలజ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాసరావుతో మాట్లాడి శైలజకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతో పాటు కొప్పల వెలమ రాష్ట్రడైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు ఉన్నారు.

# వ్యవసాయ సాంకేతికతలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు – డ్రోన్ల వినియోగంపై ముఖ్యమంత్రికి వినూత్న ప్రతిపాదన చేసిన మన్యం జిల్లా కలెక్టర్



**అమరావతి/పార్వతీపురం, మార్చి 11 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వ్యవసాయ సాంకేతికతలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కీలక కార్యాచరణను ప్రకటించారు. బుధవారం అమరావతిలో జరిగిన 6వ జిల్లా కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ ఆధునీకరణ, డ్రోన్ల వినియోగం మరియు నానో యూరియా ప్రోత్సాహంపై కలెక్టర్లతో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సదస్సులో మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి డ్రోన్ల వినియోగంపై ఒక వినూత్న ప్రతిపాదనను ముఖ్యమంత్రికి వివరించారు. టెలికాం రంగంలో 'జియో' ఏ విధంగానైతే తక్కువ ధరకు సేవలను అందించి ప్రజలను సాంకేతికత వైపు మళ్లించిందో, అదే తరహాలో డ్రోన్ సేవలను కూడా రైతులకు చేరువ చేయాలని కోరారు.

చిన్న కమతాల రైతులకు (సగటున 1.2 ఎకరాలు) అవగాహన కల్పించేందుకు, ప్రారంభంలో కేవలం రూ. 50 వంటి అత్యల్ప ధరకే డ్రోన్ ద్వారా మందుల పిచికారీ సేవలు అందించాలని ప్రతిపాదించారు. దీనివల్ల కూలీల కొరత తీరడమే కాకుండా, పురుగుమందుల వృధా తగ్గి నేరుగా మొక్కలకే అందుతాయని, తద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు.

దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు కీలక ఆదేశాలు, మార్గదర్శకాలు జారీచేశారు. గిరిజన ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలు డ్రోన్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా టెండర్లు పిలవాలని సూచించారు. సాధారణ యూరియా సబ్సిడీ భారాన్ని తగ్గించి, పర్యావరణ హితమైన, సమర్థవంతమైన నానో యూరియాను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి దీని సరఫరా కోసం ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే సాంకేతికత ఒక్కటే మార్గమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రోన్ల వినియోగం ద్వారా రైతులకు శ్రమ తగ్గి ఆదాయం పెరుగుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఈ డ్రోన్ పైలట్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు.

## ఉల్లిభద్రలో ఘనంగా అగ్ని గంగమ్మ తల్లి పండుగ

ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు

అమ్మవారి గుడి వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులు





**గరుగుబిల్లి మార్చి 11 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లి భద్ర గ్రామంలో బుధవారం అగ్ని గంగమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు బుధవారం మేళ తాళాలతో గ్రామం సమీపంలోని అగ్ని గంగమ్మ తల్లి గుడి వద్దకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్లారు.అదే విధంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అగ్ని గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకోవడంతోపాటు ప్రత్యేక పూజలు జరిపారు. ప్రతి సంవత్సరం అగ్ని గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని భక్తులు తెలిపారు.

## గాదెలవలసలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**సీతానగరం మార్చి 11 (మేజర్ న్యూస్) :** మండలం గాదెలవలస నుండి ఏగోటివలస వరకు తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శంకుస్థాపన చేశారు. బుధవారం టిడిపి నాయకులుతో కలిసి గాదెల వలసలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రజలకు పలు వరాలు కురిపించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామాలకు రోడ్లు లేకుండా పోయాయని ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని గ్రామాలకు తారు రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా గాదెలవలస గ్రామానికి ఎన్నో సేవలు చేయాల్సిన అవసరం తనకు ఉందని, గత ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చి ప్రోత్సహించిన ప్రజలను తీర్చుకుంటానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర హామీ ఇచ్చారు. ఏప్రిల్ నాటికి ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులకు తీసుకొస్తానని పేర్కొన్నారు. గాదెల వలస ప్రజలందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుతున్నారని భవిష్యత్తులో ఈ గ్రామానికి ఎన్నికలు అవసరం ఉండకపోవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు, భోగి శంకర్, కంకణపల్లి అరవింద్, సర్పంచ్ టి.రామారావుతో పాటు పలువురు నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన పి.ఆర్.సి.కమిషన్ ఏర్పాటుకు

# ముఖ్యమంత్రికి వినతి

త్వరలో కమిటీ ఏర్పాటుకు చర్యలు : ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు



**మక్కువ, మార్చి 11 (మేజర్ న్యూస్) :** నూతన పి.ఆర్.సి కమిషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రికి ఇప్పటికే విన్నవించడం జరిగింది. త్వరలో నూతన పిఆర్సి కమిటీ ఏర్పాటు జరగనుందని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు తెలిపారు. బుధవారం మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు మక్కువ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీగా ఎన్నికై ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ... నూతన పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు త్వరలో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిస్కారమే లక్ష్యంగా తాను నిరంతరం పనిచేయడం జరుగుతుందన్నారు.

ఉపాధ్యాయులు, మున్సిపల్, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవి, గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, సీఆర్టీల, ఎంటీఎస్ ఉపాధ్యాయుల సమస్యలపై తమకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిస్కారం దిశగా అడుగులు వేస్తున్నానని గాదె హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు ఇప్పించడంలో కృషి చేస్తానని తెలిపారు. మక్కువ మండల శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్సులు చింతాడ అప్పారావు, మండల సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాలేటి తవిటి నాయుడు, జిల్లా ప్రధానకార్యదర్శి కాగాన విజయ్, రాష్ట్ర బాద్యులు అమరపు సూర్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంట శశికుమార్, రాష్ట్ర కార్యదర్సులు జక్కు రామినాయుడు, ఐ గున్నరాజు, ఎంఈఓలు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా రమణి, విశ్రాంతి ఎంఈఓ పెంట సత్యనారాయణ, సంజీవి, సూర్యనారాయణ మూర్తి తదితరులు ప్రసంగించారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన పోరాటం చేస్తోంది

**పార్వతీపురం, మార్చి 11, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి 17వ తేదీన కురపామ్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు ఈ పర్యటన వివరాలు ప్రతి గ్రామంలో తెలియజేస్తూ ఉపాధి పేదలు తరలిరావాలని పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ పిలుపునిచ్చారు. కుమ్మరి గుంట పంచాయతీ దంగభద్ర గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు ప్రతి గ్రామ గ్రామాన కలిగి ప్రజలను సమాయత్వం చేయడంలో బచావో సంగ్రహ కార్యక్రమం ద్వారా పెద్దమరికి గ్రామపంచాయతీలో, చినమరికి, శివన్న దొర వలస, కొత్త ఊరు, తదితర గ్రామాలలో పార్వతీపురం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ప్రతి పల్లెలో తిరిగి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మండలాధ్యక్షులుతీళ్ళ గౌరీ శంకరరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్ల సింగు రవికుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రపు తిరుపతిరావు, ప్రసాదరావు, పాలకొండ నియోజకవర్గం కార్యకర్తలు రాజ్ కుమార్, సురేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో మద్యం ధరలు తగ్గించే ఆలోచనలో ప్రభుత్వం

## - ఆదాయం పెంచుకోవడానికేనా!




**హుకుంపేట, మార్చి 11, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం బ్రాండ్ల మద్యం ధరలు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రీమియం లిక్కర్ ధరలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయం ఉందట. దీనికి తోడు కొంతకాలంగా రాష్ట్రంలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ హవా పెరిగిందట. ఉదాహరణకు తెలంగాణలో విదేశీ లిక్కర్ బాటిల్ ధర రూ. 22వేలు ఉంటే.. ఆంధ్రప్రదేశ్ లో రూ. 25 వేల వరకు అమ్ముతున్నారట. అలా బ్రాండ్ను బట్టి ప్రీమియం లిక్కర్ ధర మారుతుంది. పొరుగు రాష్ట్రాలలో ప్రీమియం లిక్కర్ ధరలు తక్కువగా ఉండడంతో.. ఏపీలో అమ్మకాలు తగ్గాయట. ప్రీమియం బ్రాండ్ల లిక్కర్ అమ్మకాలు పెరగాలంటే.. ధరలు తగ్గాలనే ప్రతిపాదనలు వచ్చాయట. ఎక్సైజు శాఖ అధికారుల ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం.ప్రీమియం ధరల తగ్గింపు నిర్ణయాన్ని రాష్ట్ర కేబినెట్లో చర్చించి ఆమోదిస్తే ధరలు తగ్గుతాయంటున్నారు. ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే 20ప్రీమియం బ్రాండ్ల మద్యం ధరలు తగ్గనున్నాయని చెబుతున్నారు. అప్పుడు రాష్ట్రంలో ఆదాయం పెరుగుతుంది అంటున్నారు. ఒకవేళ ఏపీ ప్రభుత్వం ప్రీమియం లిక్కర్ ధరలు తగ్గిస్తే ఒక్కో బాటిల్ పెయిడ్ రూ. 2వేల నుంచి రూ. 3వేల వరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ ప్రీమియం లిక్కర్ ధరల తగ్గింపు పై పూర్తిస్థాయిలో క్లారిటీ రావాల్సి ఉంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లిక్కర్ పాలసీని పూర్తిగా మార్చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం షాపుల్ని ప్రభుత్వం నడిపించగా.. కూటమి ప్రభుత్వం మళ్ళీ టెండర్ల విధానాన్ని తీసుకువచ్చింది. దాదాపు 40బ్రాండ్ల మద్యం ధరల్ని కూడా తగ్గించారు. అయితే ప్రీమియం బ్రాండ్ల ధరలు మాత్రం తగ్గించకపోవడంతో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ విచ్చలవిడిగా వస్తోందని చెబుతున్నారు.ఈ ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోల్పోతుంది.అందుకే ప్రీమియం ధరల్ని తగ్గించే ప్రతి పాదనలు వచ్చాయి.అయితే వైన్ ధరలు కూడా తగ్గించే అవకాశాలు ఉన్నాయింటు న్నారు.ఏదైనా రాష్ట్రంలో మద్యం విక్రయించాలంటే ప్రభుత్వానికి ఎక్సైజ్ డ్యూటీతో పాటు పన్నులు చెల్లించాలి. ఆ పన్నులు చెల్లించకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తే దానిని నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అంటారు.. ఇది చట్టరీత్యా నేరం. కొన్ని రాష్ట్రాల్లో మద్యం ధరలు తక్కువగా ఉంటాయి. అందుకే అక్కడ తక్కువ ధరకు మధ్యాన్ని కొనుగోలు చేసి తీసుకువచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తుంటారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుపుతున్నా పట్టించుకునే అధికారులు కారువయ్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

# కొత్త క్యాష్ విత్‌డ్రాయల్ సిస్టమ్...




**హుకుంపేట, మార్చి 11, మేజర్‌న్యూస్:** యుపిఐ ఎటిఎం: మీ డెబిట్ కార్డ్ ఇంట్లో మర్చిపోయారా? పర్లేదు! ఇప్పుడు కేవలం మీ మొబైల్‌తోనే నగదు తీసుకోవచ్చు! ఈ రోజు భారత బ్యాంకింగ్ వ్యవస్థలో ఒక చారిత్రాత్మక రోజు. ఇప్పటి వరకు ఎటిఎం నుండి డబ్బు తీసుకోవాలంటే ప్లాస్టిక్ డెబిట్ కార్డ్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. చాలా సార్లు తొందరలో వాలెట్ ఇంట్లోనే మర్చిపోతాం, లేదా ఎటిఎం కార్డ్ మెషిన్‌లో ఇరుక్కుపోతుంది లేదా పోతుంది – – ఇలాంటి సమస్యలను మనం చాలాసార్లు ఎదుర్కొన్నాం. కానీ ఇప్పుడు ఆర్బిఐ (రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా) మరియు ఎన్పిసీఐ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకువచ్చాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో "యుపిఐ ఎటిఎం " సదుపాయం ప్రారంభమైంది. ఇకమీదట మీ స్మార్ట్‌ఫోన్‌నే మీ ఎటిఎం కార్డ్‌గా ఉపయోగించుకోవచ్చు. ఈ సదుపాయం ఎలా పనిచేస్తుందో, దాని ప్రయోజనాలు ఏమిటో చూద్దాం. 1.యుపిఐ ఎటిఎం అంటే ఏమిటి? సరళంగా చెప్పాలంటే, ఈ ఎటిఎం మెషిన్‌లో కార్డ్ పెట్టే స్లాట్ ఉండదు లేదా కార్డ్ పెట్టాల్సిన అవసరం ఉండదు. మీరు కూరగాయల దుకాణం లేదా గ్రోసరీ షాప్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బు చెల్లించినట్లే, ఇప్పుడు ఎటిఎం మెషిన్‌పై కనిపించే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నగదు తీసుకోవచ్చు. ఈ టెక్నాలజీని ఐసీసీడబ్ల్యూ (ఇంట్రపరేబుల్ కార్డ్ని?లేస్ కాష్ విత్ష్?డ్రాల్) అంటారు. 2.డబ్బు ఎలా తీసుకోవాలి? (స్టెప్ -బై -స్టెప్) ఈ ప్రక్రియ చాలా సులభం మరియు సురక్షితం ఆప్షన్ ఎంచుకోండి: ఎటిఎం స్క్రీన్‌లో "యుపిఐ కాష్ విత్ష్?డ్రాల్ " అనే ఆప్షన్ ఎంచుకోండి. అమౌంట్ నమోదు చేయండి: ఎంత డబ్బు కావాలో నమోదు చేయండి (ఉదా: ?500, ?1000, ?5000). క్యూఆర్ కోడ్ : మీరు అమౌంట్ నమోదు చేసిన వెంటనే ఎటిఎం స్క్రీన్‌పై క్యూ ఆర్ కోడ్ కనిపిస్తుంది. స్కాన్ చేయండి: మీ మొబైల్‌లో ఉన్న ఏదైనా యూపీఐ యాప్ (జీ పే,ఫోన్ పే, పేటీఎం, భీమ్) ఓపెన్ చేసి ఆ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయండి. పిన్ నమోదు చేయండి: మీ యూపీఐ పిన్ నమోదు చేసి ఓకే క్లిక్ చేయండి. డబ్బు పొందండి: అంతే! ఎటిఎం నుండి నగదు బయటకు వస్తుంది. 3.సాధారణ ప్రజలకు కలిగే ప్రయోజనాలు ఈ కొత్త సదుపాయం వల్ల ప్రజలకు మూడు ముఖ్యమైన ప్రయోజనాలు ఉంటాయి: కార్డ్ అవసరం లేదు: ఇకమీదట ఎటిఎం కార్డ్ తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. మొబైల్ ఎప్పుడూ మన దగ్గరే ఉంటుంది కాబట్టి ఎప్పుడైనా డబ్బు తీసుకోవచ్చు. మోసాల నుంచి రక్షణ: కొంతమంది మోసగాళ్లు ఎటిఎం లలో 'స్కిమ్మర్' అనే పరికరాలు పెట్టి కార్డ్ డేటాను దొంగిలిస్తారు (కార్డు క్లోనింగ్). ఇప్పుడు కార్డ్ ఉపయోగించకపోవడం వల్ల ఈ ప్రమాదం ఉండదు. పిన్ గందరగోళం ఉండదు: ఎటిఎం పిన్ వేరుగా, యూపీఐ పిన్ వేరుగా ఉండటంతో చాలా మందికి గందరగోళం ఉండేది. ఇప్పుడు కేవలం యూపీఐ పిన్ మాత్రమే గుర్తు పెట్టుకుంటే సరిపోతుంది. 4.ఎంత వరకు డబ్బు తీసుకోవచ్చు? ప్రస్తుతం భద్రత కారణంగా ఎన్పిఎన్ఐ ఒక్క ట్రాన్సాక్షన్‌కు రూ.10,000 వరకు పరిమితి పెట్టింది. ఇది రోజువారీ అవసరాలకు సరిపోతుంది. ఎక్కువ డబ్బు అవసరమైతే, బ్యాంక్ పరిమితి ప్రకారం రోజులో మరిన్ని ట్రాన్సాక్షన్లు చేయవచ్చు. ముగింపు:- ఈ రోజు నుంచి దేశంలోని ప్రధాన బ్యాంకులు (ఎస్బిఐ, హెచ్డీఫ్సీ, బ్యాంకు ఆఫ్ బరోడా వంటి) తమ కొన్ని ఎటిఎం లను అప్‌గ్రేడ్ చేసి ఈ సదుపాయం ప్రారంభించాయి. త్వరలోనే ప్రతి వీధిలో ఉన్న ఎటిఎంల్లో కూడా ఈ సిస్టమ్ అందుబాటులోకి వస్తుంది. భారతదేశం డిజిటల్ విప్లవంలో మరో బలమైన అడుగు వేసింది!

# వివో వై51 ప్రో 5జీ ఆవిష్కరణ

**విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్:** వివో ఇండియా వై సిరీస్‌లో సరికొత్త స్మార్ట్‌ఫోన్ వివో వై51 ప్రో 5జీని ఆవిష్కరించింది. మృదువైన, నమ్మకమైన పనితీరు, అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అనుభవాన్ని కోరుకునే వినియోగదారుల కోసం ఈ ఫోన్ రూపొందించబడింది. నేటి జీవనశైలికి అనుగుణంగా, ఇది స్థిరమైన, ఆధారపడదగిన స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. ?సుదీర్ఘ బ్యాటరీ లైఫ్, అంతరాయం లేని మల్టీటాస్కింగ్, రోజువారీ సులభతర వినియోగంపై దృష్టి సారించి ఈ పరికరాన్ని రూపొందించారు. వినియోగదారుల ఉత్పాదకత, వినోదానికి తోడ్పడుతూ వై సిరీస్ పోర్ట్‌ఫోలియోలో అద్భుతమైన విలువను అందించాలనే వివో నిబద్ధతకు ఈ ఫోన్ నిదర్శనం. 8జీబీ ం 256జీబీ రూ.27,999. ఇది మార్చి 11, 2026 నుంచి వివో అధికారిక వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్, అన్ని భాగస్వామ్య రిటైల్ స్టోర్లలో విక్రయానికి అందుబాటులో ఉంటుంది. రూ.2,500 వరకు క్యాష్‌బ్యాక్ (మార్చి 8 నుంచి మార్చి 16 వరకు చెల్లుబాటు అవుతుంది). ఎంపిక చేసిన బ్యాంకింగ్ భాగస్వాములతో 10 నెలల వరకు జీరో డౌన్ పేమెంట్ సౌకర్యం కలదు. జియో యూజర్లకు రూ.1,199 ప్రిపెయిడ్ ప్లాన్‌పై ఆరు నెలల పాటు 10 ఓటీటీ యాప్‌లకు ఉచిత ప్రీమియం యాక్సెస్. స్క్రీన్ డ్యామేజ్ ప్రొటెక్షన్, ఎక్స్‌టెండెడ్ వారంటీ ప్లాన్‌లపై మార్చి 14 వరకు 70 శాతం వరకు, ఆ తర్వాత మార్చి 31 వరకు 40 శాతం వరకు తగ్గింపు కలదు. ఈ సందర్భంగా వివో ఇండియా.

# పెదబయలు మండలం లో ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ప్రారంభం



**హుకుంపేట, మార్చి 11, మేజర్‌న్యూస్:** మంగళవారం నుండి పెదబయలు మండలం గిన్నెలకోట గ్రామపంచాయతీ నుంచి ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ. మంగళవారం వరకు 123 వ రోజుకు చేరుకుని అనేక గ్రామాలను పర్యటిస్తూ చింతగరువు, గిన్నెలకోట, లండులు, వంచుర్భ, దోసలబంధ, బొంగరం , రాలగొంది, చిత్రకాయపుట్టు గ్రామాలలో పర్యటించి గ్రామస్తులతో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకల చట్టం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయడం కోసం ఆదివాసి ప్రాంత ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసీలకే కల్పించేలా చట్టం చేస్తామని పలు సందర్భాల్లో ఆదివాసి ప్రాంతాల పర్యటన లో హామీ ఇచ్చి ఇప్పుడు మరిచిపోయారన్నారు. 2025 ఆగస్టు 9 న పాడేరు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు ఈ చట్టం చేస్తామని ఆదివాసి జేఏసీ కి, ఆదివాసులకు హామీ ఇచ్చారన్నారు. కావున షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేసేంతవరకు ఆదివాసులందరూ ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ చట్టం చేయడం ఆదివాసులకు చారిత్రక అవసరమే కాదు తెలుగుదేశం ప్రభుత్వం యొక్క గురుతర బాధ్యత కూడా అని రామారావు దొర అన్నారు. అలాగే ఏజెన్సీ చట్టాలు రాజ్యాంగ పరిధులు పరిగణలోకి తీసుకొని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం కూర్పు లో స్టేట్ కేడర్ పోస్టులలో 30శాతం, జోనల్ కేడర్ పోస్టులలో 50శాతం, లోకల్ కేడర్ పోస్టులన్నిటిని స్థానిక ఆదివాసీలతో భర్తీ చేసే విధంగా సమగ్రమైన చట్టం చేయాలని పలుదఫాలుగా ప్రభుత్వం తో జరిపిన చర్చలలో ఆదివాసి జేఏసీ స్పష్టం చేసింది, ఇప్పటికైనా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేయకపోతే, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా మరో మారు ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరగనుందనీ ఆదివాసి జేఏసీ హెచ్చరిస్తుంది. కావున కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే , షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేయకపోతే ఆదివాసి జేఏసీ ఉద్యామాలు తీవ్రతరం చేసి ప్రభుత్వనికి డిమాండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర, జేఏసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బూడిదే మాధవ రావు, గిరిజన విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు మణుగూరు బాబుజీ, పార్థసారథి, స్వామి, గిన్నెలకొట సర్పంచ్, మరియు ఎంపీటీసీ కొండబాబు, చీ. చిన్నారావ్, చిట్టిబాబు , లక్ష్మణ్, పోయిభ రాంబాబు, చంటిబాబు, మూర్తి, నాగార్జున, మన్మథ, మరియు అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పల్లె పల్లెకు ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ను విజయవంతం చేస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వంతో డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సెర్ప్ అవగాహన ఒప్పందం

**విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్:** అమరావతిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా, డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ మరియు సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్ ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలు, అభివృద్ధి భాగస్వాములు మరియు మహిళలు నేతృత్వంలోని సంస్థలను ఒకచోట చేర్చారు మరియు మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, ఎస్ హెచ్ జీ సంస్థలను బలోపేతం చేయడం మరియు రాష్ట్రవ్యాప్తంగా మహిళల నేతృత్వంలోని వ్యాపారాల కోసం మార్కెట్ అవకాశాలను విస్తరించడం వంటి వాటిపై ప్రకటనలు చేశారు. సెర్ప్ ద్వారా ప్రచారం చేయబడిన మహిళల నేతృత్వంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థలు స్వయం సహాయ సమూహాల డిజిటల్ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం ఈ సహకారం లక్ష్యం. ఈ భాగస్వామ్యం ద్వారా, డిజిటల్ గ్రీన్ వ్యాపార నిర్వహణ, మార్కెట్ యాక్సెస్ మరియు డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడాన్ని మెరుగుపరచడానికి డిజిటల్ సాధనాలను స్వీకరించడానికి మద్దతు ఇస్తుంది. ఈ చొరవ వాతావరణ మద్దతు గల వ్యవసాయ ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది మరియు విస్తృత వ్యవసాయ పర్యావరణ వ్యవస్థతో సంబంధాలను బలోపేతం చేస్తుంది.

## పెద్దిపాలెంలో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన



**విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దిపాలెం ఎస్సీ కాలనీలో ఏడవ వార్డు పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా పరిషత్ సభ్యుల ఆమోదంతో ఐదు లక్షల రూపాయల వ్యయంతో యు.జి.డి కాలువ, సీసీ రహదారి నిర్మాణం, అభివృద్ధి పనులు మంజూరు చేయబడినట్లు తెలిపారు. ఈ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏడవ వార్డు సభ్యురాలు ఉప్పాడ కొండమ్మ నిర్వహించారు. ముఖ్య కార్యనిర్వాహక అధికారి ద్వారా కేటాయించిన నిధులతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె వివరించారు. కాలనీలో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు డ్రైనేజీ కాలువలు, సీసీ రహదారులు నిర్మించడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు అప్పారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యంగా దళితవాడల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వర్షాకాలంలో దళిత కాలనీల్లో నీరు నిలిచిపోవడం, రహదారులు చెడిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ, ఆధునీకీకరణతో పాటు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అన్నారు. గుడిలోవఛానల్ నీటి సంఘం వైస్ చైర్మన్ ముదిలి చిన్నయ్యపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో కూటమి ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలను గుర్తించి నిధులు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కోడి చంద్రరావు, బోని రామసత్యం, గుర్రపు గంగ, మల్లారపు సంతోష్, యు.శివతో పాటు కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు అధికారులను కోరారు.

## బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల విద్యార్థి ప్రతిభ



**విశాఖఎడ్యుకేషన్, మార్చి 11, మేజర్‌న్యూస్:** బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల విద్యార్థి బిఏ మొదటి సంవత్సరం ప్రతిభ సాధించారు. ఈ నెల మార్చి రెండవ తారీకు నుండి నాలుగో తారీఖు వరకు ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల విద్యార్థి బిఏ మొదటి సంవత్సరం చదువుతున్న వి జగదీష్ కు 90 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా జగదీష్ ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి మధు కుమార్ గారు అభినందించారు ముందు ముందు జరగబోయే ఓపెన్ నేషనల్ ఛాంబర్ షిప్ లో మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి ఎస్ కె చక్రవర్తి గారు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ వై శ్రీనివాసరావు పిడి డాక్టర్ బి ఆర్ ఎస్ లక్ష్మారెడ్డి జగదీష్ ని అభినందించారు. అలాగే కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు వి జగదీష్ ను అభినందించారు.

# నేత్రోత్సాహంగా గాయత్రీ కళాశాల వార్షికోత్సవం



**విశాఖఎడ్యుకేషన్, మార్చి 11, మేజర్‌న్యూస్:** గాయత్రీ విద్యాపరిషత్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ కళాశాల అటానమస్ అరుబయలు రంగస్థల ప్రాంగణంలో కళాశాల వార్షికోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఈకార్యక్రమానికి ఆచార్య పి. సోమరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్టీ ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆఫ్ సైన్సెస్ పూర్వ ఉపకులపతి నెఫ్రాలజిస్ట్ ఆచార్య టి. రవిరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించడం వలన విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణిస్తారని తెలిపారు. విద్యార్థులు కళాశాల అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకోవాలన్నారు. గాయత్రి విద్యాపరిషత్ విశ్వవిద్యాలయం గా పరిణమిస్తున్న నేపథ్యంలో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో విద్యార్థులు జ్ఞానాన్ని విస్తరించు కోవాలన్నారు. సభకు అధ్యక్షతను ఆచార్య వి. సోమరాజు వ్యవహరించిన నేపథ్యంలో ప్రిన్సిపల్ ఆచార్య కె.యస్.బోస్ వార్షిక నివేదికను సమర్పిస్తూ గత సంవత్సరంలో అధ్యాపకులు విద్యార్థులు సాధించిన విజయాలని వివరించారు. కోర్సుల రూపకల్పనలో జాతీయ విద్యా విధానం సూచనలనకు అనుగుణంగా విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యాల ఆధారిత విద్యను అందించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని గాయత్రి విద్యాపరిషత్ దృష్టిలో పెట్టుకుని విద్యార్థులను దిద్దుతున్నారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. చదువుతోపాటు క్రీడాకారులు, ఎన్ సి సి , విద్యార్థులు కార్యక్రమాలు ప్రదర్శన చేసిన వారికి బహుమతి ప్రధానం చేసారు. అధ్యాపకులు, సహాయ సిబ్బంది సమైక్యకృషికి నిదర్శనంగా వారిని అభినందించారు. రుషికొండ ప్రాంగణంలో గాయత్రి విద్యాపరిషత్ ప్రతినిధులు డి. దక్షిణామూర్తి, ఆచార్య ప్రగడ రాజగణపతి, ఆచార్య పి.వి మోహిని, ఆచార్య వినయ్, ఆచార్య ఐ.యస్. పల్లవి, డి.గిరిధర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘాయుష్మాన్ యాప్ ఉచిత సేవలను ప్రారంభించిన

### - సినీనటుడు సుమన్



**ఆరిలోవ, మార్చి 11, మేజర్‌న్యూస్:** ప్రాణాపాయం నుంచి కాపాడటమే దీర్ఘాయుష్మాన్ యాప్ ముఖ్య లక్ష్యమని సినీ నటులు సుమన్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న మెడీసీ హాస్పిటల్ లో 'దీర్ఘాయుష్మాన్ యాప్' ఉచిత సేవలు ప్రారంభించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీనటులు సుమన్ హాజరయ్యారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... వృద్ధులు, చిన్నారులు, మహిళలు కొన్ని సమయాలలోనే అత్యవసర చికిత్స అవసరం ఉంటుందని, ప్రమాద ఘటనలో జరిగే సమయంలో కొందరు అంబులెన్స్ లకు ఫోన్ సమాచారం ఇచ్చినప్పటికీ ట్రాఫిక్ జామ్ సమస్య తో పాటు మారుమూలల ప్రాంతాలకు రవాణా సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కానీ బైక్ అంబులెన్స్ ద్వారా నరుసుల తో పాటు వైద్యుడిని కూడా దీర్ఘాయుష్మాన్ యాప్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించడంతో బైక్ అంబులెన్స్ ఎక్కడున్నా వచ్చి అత్యవసర వైద్య సేవలో పొందేందుకు బహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం గర్వకారణమని తెలిపారు. దీర్ఘాయుష్మాన్ సంస్థ వ్యవస్థాపకులు మద్దినేని రవిచంద్ర , మెడిసీ ఎండి డాక్టర్ శిరీష రాణి మాట్లాడుతూ.. వైద్య విభాగానికి సంబంధించిన అనేక ఇతర సేవలను నేరుగా ఇంటి వద్ద పొందే అవకాశం కనిపిస్తున్నామన్నారు. ఆధునిక వైద్య సాంకేతిక పరికరాలతో ఇంటి వద్ద ఎక్కడ అవసరమైతే అక్కడ వైద్య సేవలను అందించాలని లక్ష్యంతో దీర్ఘాయుష్మాన్ ఉచిత సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగకరంగా ఈ సమావేశంలో తెలిపారు.

# అసాంఘిక శక్తులపై పోలీసుల ఉక్కుపాదం..

**- బెల్ట్ మద్యం, గంజాయి పై పీఎంపాలెం పోలీసుల నిఘా**

**- గంజాయి, బెల్ట్ షాపులపై దాడులు... పలువురిపై కేసులు**

**- కేఎ1, కేఎ2 కాలనీలలో విస్తృత తనిఖీలు - నేర నియంత్రణలో పీఎంపాలెం పోలీసుల దూకుడు**




**మధురవాడ, మార్చి 11, మేజర్‌న్యూస్:** పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో నేరాల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో, నార్త్ ఏసీపీ అప్పలరాజు సూచనల మేరకు స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది కలిసి ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. జనవరి నుంచి ఇప్పటివరకు 70 రోజుల కాలంలో 10 మద్యం దుకాణాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిని గుర్తించి వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. అక్రమ మద్యం విక్రయించడం చట్టరీత్యా నేరమని వారికి అవగాహన కల్పించారు. ఇక గంజాయి కేసుల విషయంలో కూడా పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. పీఎంపాలెం పరిధిలో మూడు గంజాయి కేసులు నమోదు చేసి నలుగురిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. పోలీసుల సమాచారం ప్రకారం




పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 46 మంది రౌడీ షీటర్లు ఉండగా, అందులో ఆరుగురు ప్రస్తుతం జైలులో ఉన్నారు. బయట ఉన్న 40 మంది రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రతి ఆదివారం స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరికి హాని చేయకుండా శాంతి భద్రతలు కాపాడాలని వారికి సూచిస్తున్నారు. ఇటీవల కే--1, కే--2 కాలనీలలో నార్త్ ఏసీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో సీఐ బాలకృష్ణ పాల్గొని విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ప్రతి ఇంటిలో నివసిస్తున్న వారి గుర్తింపు పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని నాలుగు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను సీజ్ చేశారు. అలాగే అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి 60 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

# రూ. 6.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధి ప్రాధాన్యతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పెందుర్తి జోన్ 96 వ వార్డు పరిధిలోని సుమారు రూ.491.27 లక్షలతో పబ్లిక్ వర్క్స్, సుమారు రూ.153.37 లక్షలతో తాగునీటి పైప్లైన్లు మార్పు పనులకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు గారితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి, సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పెందుర్తి పరిధి లో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని, నేడు సుమారు రూ.644.64 లక్షల వ్యయంతో శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మాణం కు శంకుస్థాపన, జన చైతన్య లేఔట్ వద్ద తారు, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, దొగ్గవానిపాలెం ఓల్డ్ విలేజిలో సిసి రోడ్డు, కాలువలు ప్రారంభోత్సవం , పెందుర్తి బ్రిడ్జి నుండి గొర్లి వారి కల్లాల వరకు తారు రోడ్డు ప్రారంభోత్సవం, దొగ్గవానిపాలెం కాలనీ లో సిసి రోడ్లు, కాలువలు ప్రారంభోత్సవాలు,ప్రసాద్ నగర్ లో పార్క్ నిర్మాణం, దొగ్గవానిపాలెం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపన, గొర్లివారికాలనీ ప్రాంతాలలో పైప్ లైన్ పనులు, హారిజాంటల్ డైరెక్షనల్ డ్రిల్లింగ్ పద్ధతిలో క్యారియర్ పైపు ఏర్పాటు , పెందుర్తి జంక్షన్ నుండి రైల్వే గేట్ ప్రాంతం వరకు పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయుట, గోర్లివాని కాలనీలోని జనచైతన్య లేఅవుట్ నుండి ఏకలవ్య కాలనీ వరకు పైప్‌లైన్లను ప్రారంభోత్సవం పెందుర్తి శాసనసభ్యులతో కలిసి చేసామన్నారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, పెందుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులను సమదృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి పరిధిలోని 96 వ వార్డులో సుమారు 6.45 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసామని, శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందించాలని ఆదేశించారు.

# జిజ్ఞాసతో ముందుకు సాగాలి

## - నేర్చుకోవాలనే తపన నూతన అవకాశాలను కలిగిస్తుంది



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 11, మేజర్‌న్యూస్:** జిజ్ఞాసతో ముందుకు సాగాలని యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా చీఫ్ అడ్వాన్సెమెంట్ ఆఫీసర్ ఫియోన్ అలెన్ అన్నారు. బుధవారం బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించిన కెరియర్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శతాబ్ది వేడుకలను జరుపుకుంటున్న ఆంధ్ర విశ్వవిద్యాలయానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వందేళ్ల ఘన చరిత్ర, అద్భుతమైన విజయాలతో ఈ విశ్వవిద్యాలయం ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. మీ అందరి విజయాలను చూస్తుంటే నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. కెరీర్ గురించి ప్రారంభదశ నుండే ఆలోచించడం విద్యార్థులకు లభించిన ఒక గొప్ప అవకాశమన్నారు. ఈ కార్యక్రమంపై నమ్మకం ఉంచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తన వ్యక్తిగత కెరియర్ అంతా జిజ్ఞాస, సేవా దృక్పథంపైనే ఆధారపడి ఉందన్నారు. యూనివర్సిటీలో స్నేహితులతో కలిసి పనిచేయడం వల్ల తనకు జట్టుగా పనిచేయడం యొక్క ప్రాముఖ్యత తెలిసిందని చెప్పారు. తాను చదువుకునే రోజుల్లో ఒక స్వచ్ఛంద సంస్థ లో పనిచేయాలని అనుకున్నానని, తన మెంటార్స్ సరైన దిశలో నడిపించారని వివరించారు. మెంటార్లు అందించిన ప్రోత్సాహమే తాను ఆస్ట్రేలియాకు వెళ్లడానికి, తరువాతి కాలంలో వెస్టర్న్ ఆస్ట్రేలియా యూనివర్సిటీలో నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి దోహదపడిందన్నారు. యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడానికి, ప్రస్తుత తరం విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు ప్రశ్నలు అడగడానికి వెనుకాడవద్దని సూచించారు. మెంటార్స్ మీ సందేహాలను తీర్చడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరంలో ఉన్నప్పటికీ, నేర్చుకోవాలనే తపనను కలిగి ఉండాలన్నారు. కొత్త అవకాశాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. సందేహాలను నివృత్తి చేసుకుంటూ జ్ఞానాన్ని సముపార్జించాలన్నారు. నేర్చుకోవాలనే తపన నూతన అవకాశాలను కలిగిస్తుందన్నారు.ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ వెస్టర్న్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయంతో ఏయూ చేసుకున్న ఎంఓయూను కార్యరూపంలో చూపుతూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనికి వెస్టర్న్ ఆస్ట్రేలియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అమిత్ చక్మా గారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కెరీర్ డెవలప్మెంట్ విషయంలో తనకు స్పష్టమైన విజన్ ఉందని, దీనిలో భాగంగా విశ్వవిద్యాలయంలో ట్రైనింగ్– ప్లేస్మెంట్, స్కిల్ డెవలప్మెంట్, మరియు ఇన్నోవేషన్లను సమన్వయం చేస్తూ 'కెరీర్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్'ను బలోపేతం చేశామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒకరికొకరు సహకరించుకోకపోతే రాణించడం కష్టమన్నారు. నేటి ప్రపంచంలో మన ప్రతిభను లేదా జ్ఞానాన్ని దాచిపెడితే మనం విఫలమవుతామని అన్నారు. నేటి ప్రపంచం 'ఇవ్వడం మరియు తీసుకోవడం' అనే సూత్రంపై నడుస్తోందన్నారు. కెరియర్ను మలచుకునే సమయంలో విద్యార్థులు వాయిదావేసే తత్వాన్ని మానుకోవాలని సూచించారు. యూనివర్సిటీలో అడుగుపెట్టిన మొదటి రోజు నుండే లక్ష్యం ఏర్పరచుకుని దాని దిశగా పనిచేయడం, మీరు ఎంపిక చేసుకున్న కోర్సుపై స్పష్టమైన ప్రణాళిక ఉండాలన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గనిర్దేశం చేసే విధంగా ఒక క్రమబద్ధమైన మెంటరింగ్ ప్రోగ్రాము త్వరలో ప్రారంభించబోతున్నామని ప్రకటించారు. విద్యార్థులు తమ బహుముఖ ప్రజ్ఞను నిర్ణీత సమయంలో ఎలా ప్రదర్శించాలో తెలుసుకోవాలని, అప్పుడే విజయం సాధ్యపడుతుందన్నారు. కెరియర్ బిల్డింగ్ లో కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో వెస్టర్న్ ఆస్ట్రేలియా ప్రభుత్వం ట్రేడ్ ఇన్వెస్ట్మెంట్ కమీషనర్ డాక్టర్ ఇయాన్ మార్చినస్, సిపిడిసి డీన్ ఆచార్య వజీర్ మహమ్మద్, ఐసిఇడిసి చైర్ పర్సన్ రాక్వెల్ ప్రాఫ్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా ఏయూ ఆచార్యులకు నిర్వహించిన కెరియర్ మానిటరింగ్ ఆఫ్ ఫస్ట్ ఇయర్ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు కెరియర్ ప్లానింగ్, సైబర్ సెక్యూరిటీ అంశాలపై అవగాహన కల్పించారు.

# బాల్యం చిన్నారులకు చెక్కీలు అందజేత



**విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని 30 బాల్యం కేంద్రాలలో 800 వందల మంది విద్యనభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి లక్ష్యంగా పిల్లలకు అధిక శక్తినిచ్చే పోషకాహార వేరుశెనగ చెక్కిలను దాత తిరుమలరాజు సంపత్ విజ్ఞేశ్ వర్మ అందించారని జీవీఎంసీ బాల్యం ప్రాజెక్ట్ ఆఫీసర్ హెచ్. శంకర్రావు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 30 కేంద్రాలలోని 800 మంది పేద, అర్హత ఉన్న బాల్యం విద్యార్థినీ విద్యార్థులకు మంచి పోషక విలువలు కలిగిన మల్టీ గ్రెయిన్ హోమ్ మేడ్ వేరుశెనగ చెక్కిలను దాత తిరుమల రాజు సంపత్ విజ్ఞేశ వర్మ ఆరిలోవ ఆపరేషన్ కాలనీ లో నిర్వహించబడుతున్న బాల్యం విద్యా కేంద్రంలో అందించారని ఈ సందర్భంగా వారికి బాల్యం ప్రాజెక్ట్ ఆఫీసర్ కృతజ్ఞతలు తెలిపారు. బాల్యం చిన్నారులకు అందించిన వేరుశెనగ చెక్కిలలో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్ లతోపాటు ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు యాంటీ–ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వలన పిల్లలలో శారీరక బలం, మేధస్సు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరింతమంది దాతలు ముందుకు రావాలని, అలాగే జీవీఎంసీ బాల్యం ప్రాజెక్టు ద్వారా పిల్లలకు విద్యతో పాటు ఆరోగ్యం, పోషణ, సంరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్యం ప్రాజెక్టు కో – ఆర్డినేటర్ మోహన్ కుమార్ ఆవుపాటి, సూపర్వైజర్, బాల్యం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లిగల్ఫ్ పరిస్థితి వచ్చే వారం చక్కబడే అవకాశంలి

## - జ్యోతిష్య నిపుణుడు లక్కోజు శివరామ



**విశాఖపట్నం, మార్చి 11, మేజర్‌న్యూస్:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు వచ్చే వారం నుంచి కొంతమేర చక్కబడే అవకాశం ఉందని ప్రముఖ అంతర్జాతీయ జ్యోతిష్య నిపుణుడు లక్కోజు శివరామ తెలిపారు. జ్యోతిష్య శాస్త్రంలో నవరహాల గోచారం ప్రకారం మార్చి 15, 2026 తర్వాత పరిస్థితులు శాంతి దిశగా మారే సూచనలు ఉన్నాయని ఆయన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా, ఇజ్రాయిల్ మరియు ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో పశ్చిమాసియా గల్ఫ్ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. దాడులు, ప్రతిదాడులతో పరిస్థితి మరింత తీవ్రమైందని ఆయన పేర్కొన్నారు. ఈ యుద్ధ పరిస్థితుల కారణంగా అమాయక ప్రజలు, చిన్న పిల్లలు, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమని తెలిపారు. యుద్ధ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా పెట్రోలియం, గ్యాస్ ధరలు పెరిగి అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం పడుతోందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరగడంతో ప్రజల జీవన విధానం దెబ్బతింటోందని వివరించారు. అయితే నవరహాల సంచారం ప్రకారం మార్చి 15 తర్వాత మధ్యవర్తిత్వం ద్వారా అమెరికా--ఇజ్రాయిల్ మరియు ఇరాన్ మధ్య శాంతి చర్చలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, తద్వారా యుద్ధ పరిస్థితి తగ్గే సూచనలు కనిపిస్తున్నాయని లక్కోజు శివరామ తెలిపారు.

# వైసీపీలో జాలర్లకు గుర్తింపు



**అక్కయ్యపాలెం, మార్చి 11, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్సీపీలో జారల్లకు సముచిత స్థానం కల్పించేలా కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కి నూతనంగా నియమితులైన సౌత్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ చింతపల్లి లీలా కృష్ణ ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆసీలమెట్ట కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వాసుపల్లి సమక్షంలో 15 మంది న్యాయవాదులను వైయస్సార్సీపీలో చేరారు. జాలరి కమ్యూనిటీ నుండి రాష్ట్రస్థాయి నుండి నియోజకవర్గం వరకు అనేకమందికి సముచిత స్థానం కల్పించిన వాసుపల్లి కి రుణపడి ఉంటామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని వారు తెలిపారు. లీలా కృష్ణ నియమితుల అవ్వడం పట్ల జాలరి కమ్యూనిటీ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన న్యాయవాదులకు అభినందనలు తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న సేవలు మళ్లీ రాష్ట్రానికి అవసరమన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని రంగాలు కుదేలయ్యాయని, ముఖ్యంగా పేదల సంక్షేమ అభివృద్ధి కుంటిపడిందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేక, విద్య వైద్యాన్ని గాలికి వదిలేసారని దుయ్యబట్టారు. మత్స్యకారులు అంటే చంద్రబాబుకు మొదటి నుండి చిన్న చూపేనన్నారు. సముచిత స్థానం కల్పించిన వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతానికి జాలర్లు అంతా ఏకం కావాలని వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన న్యాయవాదులు ఎం అరుణ్ కుమార్, కే కృష్ణవేణి, ఆర్ చిరంజీవి, ఎస్ మనోహర్, వి జాక్, సత్యనారాయణ, బి శ్రీనివాస్, శ్రీను కాగా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దశమంతుల చిన్ని, వార్డు అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు, జిల్లా నాయకులు నీలపు లక్ష్మి, మాదాబత్తుల రమేష్, వేణు, మాడుగుల నారాయణమూర్తి, తదితరు పాల్గొన్నారు.

# యువత ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలి

**- వికసిత్ భారత్ కు యువత మేధస్సు కీలకం**



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 11, మేజర్‌న్యూస్:** యువత ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని ఎన్.ఎస్.టి. ఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ అన్నారు. బుధవారం ఏయూ ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్పైక్స్-26 సదస్సును ఆయన ప్రారంభించి, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడంలో యువత మేధస్సు ఎంతో కీలకంగా నిలుస్తుందన్నారు. నేడు సెన్సార్సన్నీ ఐఓటితో అనుసంధానం అయి ఉన్నాయన్నారు. సాంకేతిక ప్రగతి శరవేగంగా జరుగుతోందని, ప్రతీ విద్యార్థి మార్పులను తెలుసుకుంటూ, ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు అవకాశాలకు కొదవ లేదన్నారు. ఇనుస్ట్రుమెంటేషన్ రంగంతో తనకున్న అనుభవాలను పంచుకుంటూ సాంకేతికతో వచ్చిన మార్పులు, నేడు ఎక్కడ నుంచయినా మనం సమాచారాన్ని పర్యవేక్షించే అవకాశం ఉందన్నారు. సెన్సార్ టెక్నాలజీ, ఫాబ్రికేషన్ టెక్నాలజీలలో వచ్చిన మార్పులను వివరించారు.

# పెందుర్తి పోలీసుల విస్తృత తనిఖీలు ..

**- సాయి నిరంజన్ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ - పత్రాలు లేని 10 బైకులు, 2 ఆటోలు స్వాధీనం**





**పెందుర్తి, మార్చి 11, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నిరంజన్ కాలనీ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక తనిఖీలు ఉదయం 05:00 గంటల నుండి 07:00 గంటల వరకు కొనసాగాయి. ప్రాంతంలో నేరాలను అరికట్టడం మరియు శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో పోలీస్ సిబ్బంది కాలనీలోని పలు ఇళ్లను మరియు అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేని 10 మోటార్ బైకులు మరియు 2 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రాంతానికి చెందిన ముగ్గురు రౌడీ షీటర్ల ఇళ్లను కూడా పోలీసులు తనిఖీ చేసి, వారి కదలికలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా పెందుర్తి సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రాంతంలో నేరాలను అరికట్టడం మరియు శాంతిభద్రతలను కాపాడడం కోసం ఇటువంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలి..

**- గుర్రంపాలెం ఇండస్ట్రియల్ పార్క్ సర్వీస్ సొసైటీ వార్షిక సమావేశం - ముఖ్య అతిథిగా పెందుర్తి సీఐ సతీష్ హాజరు**




**పెందుర్తి, మార్చి 11, మేజర్‌న్యూస్:** పెందుర్తి మండలం గుర్రంపాలెం నోటిఫైడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇండస్ట్రియల్ పార్క్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో వార్షిక సాధారణ సమావేశం గుర్రంపాలెం ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ కె.వి. సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పారిశ్రామిక పార్క్ పరిధిలో భద్రతా చర్యలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పరిశ్రమల ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా అనుమానాస్పద కార్యకలాపాలను ముందుగానే గుర్తించవచ్చని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో భద్రతా సిబ్బందిని నియమించడం ద్వారా పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రత మరింత బలోపేతం అవుతుందని సూచించారు.పరిశ్రమల యజమానులు, సొసైటీ సభ్యులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. పరిశ్రమల భద్రత కోసం పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తే నేరాలను నివారించడంతో పాటు భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని చెప్పారు. సమన్వయంతోనే భద్రత బలోపేతం పరిశ్రమల యజమానులు, సొసైటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలను అమలు చేయాలని సీఐ కె.వి. సతీష్ కుమార్ కోరారు. పరిశ్రమల పరిధిలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇండస్ట్రియల్ పార్క్ సర్వీస్ సొసైటీ సభ్యులు, పరిశ్రమల యజమానులు, ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో బెల్టు షాపులపై పోలీసుల దాడులు

**- అక్రమ మద్యం అమ్మితే జైలు కు తప్పదు - పద్మనాభం సిఐ శ్రీధర్**



**పద్మనాభం, మార్చి 11, మేజర్‌న్యూస్:** పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో పొట్నూరు గ్రామంలో బెల్ట్ షాపు లపై పద్మనాభం పోలీసులు టాస్కోర్స్ జాయింట్ ఆపరేషన్ తో మెరుపు దాడులు చేశారు. ఈ దాడులలో బెల్టు షాప్ నిర్వహిస్తున్న ముద్దాడ ఎర్రి నాయుడు వద్ద నుండి 576 (180మి. లీ.) మద్యం బాటిల్స్ ను టాస్కోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముద్దాడ ఎర్రి నాయుడు పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పద్మనాభం సీఐ సిహెచ్ శ్రీధర్ బెల్ట్ మాఫియా లకు కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు.పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సీఐ సిహెచ్ శ్రీధర్ స్పష్టం చేశారు. బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పద్మనాభం మండల ప్రాంతంలో చట్టవిరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాలు, కాలనీలలో బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం అమ్మే వారిని గుర్తించి వారి పై కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అక్రమ మద్యం విక్రయాలు సమాజానికి హానికరమని, యువత భవిష్యత్తును దెబ్బతీసే ఈ విధమైన కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సీఐ శ్రీధర్ తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# సమాజ మనుగడకు సాహిత్యం స్ఫూర్తి..



**నరసన్నపేట, మార్చి 11, మేజర్‌న్యూస్** :నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అతిధి ఉపన్యాసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తొగరాం డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు పి. అచ్యుత రావు "తెలుగు సాహిత్యం- సామాజిక చైతన్యం" అనే అంశంపై తన పరిశోధనాత్మక అంశాలను విద్యార్థులతో ముచ్చటించారు. సాహిత్యము సమాజము యొక్క కదలికలను, పరిణామ క్రమాన్ని గ్రంథస్తం చేస్తుందన్నారు. సమాజానికి సాహిత్యానికి విడదీయరాని బంధం ఉందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మూలాలను గ్రహించి, తదనుగుణముగా బావి జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. సాహిత్యం మానవుని ఆనందానికే కాకుండా పరిపూర్ణ జీవితాన్ని ఆస్వాదించేందుకు దోహదపడుతూ స్ఫూర్తి నింపుతుందని తెలుగు అధ్యాపకులు డాక్టర్ జి రవికుమార్ అన్నారు. పలువురు అధ్యాపకులు

# పేదలకు 53 ఇళ్ల స్థలాలు..

**శ్రీకాకుళం మార్చి 11 మేజర్ న్యూస్** :శ్రీకాకుళం నియోజకవర్గం చింతాడ సంత ప్రాంతంలో పేదల స్థలాల సమస్య దాదాపు 25 సంవత్సరాలుగా పరిష్కారం లేకుండా కొనసాగుతోంది. 1999 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసినప్పటికీ, ఆ కుటుంబాలకు ఇప్పటివరకు స్థలాలు కేటాయించకపోవడంతో వారు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ వచ్చారు. మధ్యలో ఎన్నో ప్రభుత్వాలు మారినా, పలుమార్లు అధికారులను సంప్రదించినా సమస్య మాత్రం అలాగే ఉండిపోయింది. ఈ నేపథ్యంలో ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ ఈ విషయాన్ని పట్టుదలగా తీసుకున్నారు. గత రెండు నెలలుగా ఆయన నిరంతరం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వో తదితర రెవెన్యూ అధికారులతో పలుమార్లు సమావేశమై పేదల సమస్యను వివరించి త్వరగా పరిష్కారం చూపాలని కోరారు. గొండు శంకర్ చొరవతో అధికారులు చర్యలు చేపట్టి చింతాడ సంత ప్రాంతంలోని భూమిని సాగు చేసి లేఅవుట్ వేయడం పూర్తి చేశారు. అక్కడ నివసిస్తున్న మొత్తం 53 పేద కుటుంబాలకు స్థలాలు కేటాయించేందుకు అవసరమైన ప్రక్రియ దాదాపు పూర్తయిందని అధికారులు తెలిపారు. త్వరలోనే అధికారికంగా స్థలాలు కేటాయించి ఆ కుటుంబాలకు న్యాయం చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా తమకు న్యాయం జరుగుతుందా



లేదా అనే అనుమానంలో ఉన్న పేద కుటుంబాలకు ఆశాకిరణం కనిపించింది. తమ సమస్యను పట్టించుకుని అధికారులతో నిరంతరం మాట్లాడి పరిష్కారం చూపించిన గొండు శంకర్‌కు అక్కడి ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఎన్నో సంవత్సరాలుగా మేము ఎదురుచూస్తున్న సమస్యను గొండు శంకర్ ముందుకు వచ్చి పరిష్కరించేందుకు కృషి చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. పేదల కోసం పనిచేసే నాయకుడిగా ఆయన నిలిచారు" అని అక్కడి లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించి 53 కుటుంబాలకు స్థలాలు అందించే కార్యక్రమాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని గొండు శంకర్ తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాను ఎప్పుడూ ముందుండి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు..

# శర్వాణి కృషికి సరైన గుర్తింపు "ఉత్తమ పాఠశాల అవార్డు"



**అరసవల్లి, మార్చి 11, మేజర్‌న్యూస్** :ఎడ్యు కనెక్ట్ ఇన్ అనే జాతీయస్థాయి స్కూల్ సెర్చ్ ప్లాట్ఫామ్ డిసెంబర్ 2025, జనవరి 2026 మధ్య దేశ వ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది తల్లిదండ్రులకు సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో శ్రీకాకుళం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో అకడమిక్ ఎక్సెలెన్స్, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న అరసవిల్లి రోడ్లో గల శర్వాణి విద్యాలయను బెస్ట్ స్కూల్ అవార్డుకు ఎంపిక చేసారు. ఈ సందర్భంగా ఎడ్యు కనెక్ట్ ఇన్ సంస్థ నుండి బెస్ట్ స్కూల్ సర్టిఫికేట్ను వర్చువల్గా అందజేసారు. ఇందులో భాగంగా విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి బలివాడ మల్లేశ్వరరావు బెస్ట్ స్కూల్ సర్టిఫికేటును సభాముఖంగా ఆవిష్కరించి శర్వాణి విద్యాసంస్థల వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు, కరస్పాండెంట్ ఎ. ఆంజనేయులు, హెడ్మిస్ట్రెస్. డా॥ కె. రేఖ లకు అందజేసారు. ఈ సందర్భంగా బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ స్థాపించిన నాటినుండి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వివిధ వినూత్న కార్యక్రమాలను అవలంబిస్తూ విద్యార్థులలో సృజన, శోధన, సాధనలకు పదునుబెట్టి సత్ఫలితాలను సాధించడంలో శర్వాణి సఫలీకృతమైందని, అందుకుగాను ఇటువంటి ఉన్నత గుర్తింపును సాధించడం చాలా సంతోషదాయకమని, అత్యున్నత పురస్కారాలు లభించడం సంస్థ సేవాతత్పరతకు మరింత ప్రోద్బలాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. లాభాపేక్ష లేకుండా పేద, మధ్యతరగతి వర్గాలకు అత్యంత చేరువగా విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రజల మన్నలను సూరిబాబు ఆధ్వర్యంలో శర్వాణి సంస్థ పొందగలగడం సిక్కోలు విద్యా చరిత్రకే ఒక మంచి గుర్తింపుగా అభివర్ణించారు. శర్వాణి విద్యాసంస్థల అధినేత అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ సంస్థను స్థాపించినప్పుడు ఉన్న సదాశయాలను నెరవేర్చేందుకు తనతోపాటు కరస్పాండెంట్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ డా॥ రేఖ, అత్యంత అనుభవశీలురైన తమ ఉపాధ్యాయ బృందం చేసిన అవిరళకృషి ఫలితంగా ఎడ్యు కనెక్ట్ ఇన్ జాతీయ సంస్థవారు చేసిన సర్వేలో తమ సంస్థ పేరును ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది తమకు నూతన ఉత్తేజాన్నిచ్చిందని, మరిన్ని ప్రామాణిక విద్యా, విద్యేతర కార్యక్రమాలను రూపొందించి విద్యారంగానికి సేవ చేసే బాధ్యతను పెంచిందని ఎడ్యు కనెక్ట్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు మాట్లాడుతూ సూరిబాబు ఆశయాలకు అనుగుణంగా ప్రతిరోజు తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేవిధంగా ప్రణాళికా బద్ధంగా నిబద్ధతో చేపట్టిన కార్యక్రమాలు తమకు నిరంతరం శ్రీరామరక్షగా నిలిచి తల్లిదండ్రులలో సదలని నమ్మకాన్ని పెంపొందించాయన్నారు. ఇకపై కూడా మరిన్ని కొత్త విద్యాకార్యక్రమాలతో తల్లిదండ్రులకు చేరువౌతామన్నారు. హెడ్మిస్ట్రెస్ డా॥ కె. రేఖ మాట్లాడుతూ కేవలం బాగా చదివే విద్యార్థులనే కాకుండా అభ్యసనా లోపాలుగల విద్యార్థులలో కూడా నేర్చుకోవాలనే కుతూహలాన్ని ప్రేరేపించేదిగా ప్రయోగాత్మక – పరిశీలక అభ్యసనా విధానాన్ని అవలంబిస్తూ విద్యార్థులలో నైతిక స్థైర్యాన్ని తమ సంస్థ ప్రత్యేక పాఠ్యప్రణాళికగా అవలంబిస్తుందని ఇలాంటి జాతీయస్థాయి సంస్థలిచ్చే అవార్డులు తమ నిబద్ధతకు గుర్తింపుగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బలివాడ.మల్లేశ్వరరావు, సంస్థ యాజమాన్యాన్ని, ఉపాధాయులను, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమములో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిరిపురం



**కొత్తూరు, మార్చి 11,(మేజర్‌న్యూస్ )**:భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చోడవరపు నరసింహ మూర్తి సోదరుడు కృష్ణమూర్తి అనారోగ్యం తో మృతి చెందడం తో కొత్తూరు లో మృతుని కుటుంబానికి జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు బుధవారం పరామర్శించారు. మృతుని ఆత్మ కు శాంతి కలగాలని కోరుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, మాజీ యంపిటిసి చోడవరపు జోగినాయుడు , జర్నలిస్ట్ సి హెచ్ కొండలరావు, జిల్లా కార్యదర్శి కాపల దమయంతి, సి హెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకళ నేచురల్స్ మిల్ స్టోర్ ప్రారంభం



## – ఆరోగ్యకరమైన ఆహారాన్ని వినియోగించే అవకాశం

**శ్రీకాకుళం మార్చి 11 మేజర్ న్యూస్** :స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో సహజసిద్ధమైన సేంద్రియ పిండి పదార్థాలను తయారు చేసి విక్రయించే శ్రీకళ నేచురల్స్ మిల్ స్టోర్ ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. శ్రీకాకుళం నగరంలోని టీపీఎం స్కూల్ సమీపంలో శ్రీకాకుళం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఈ స్టోర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు పసుపు, కారం, రాగి వంటి పదార్థాలను మిల్లులో ఆడించి అక్కడే వినియోగదారులకు విక్రయించే విధంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. సహజసిద్ధమైన, పర్యావరణ హితమైన పసుపు, కారం, రాగి పిండి వంటి నాణ్యమైన పదార్థాలు ప్రజలకు అందుబాటులోకి రావడం వల్ల ఆరోగ్యకరమైన ఆహారాన్ని వినియోగించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ స్టోర్‌ను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన, ఆరోగ్యకరమైన పిండి పదార్థాలను వినియోగించుకోవాలని సూచించారు. సాధారణ ధరలకే మంచి నాణ్యతతో పిండిని అందించేందుకు మహిళా సంఘ సభ్యులు చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పాండ్రగి శంకర్ , రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు మూకాళ్ళ శ్రీనివాస్, స్టేట్ ఏం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ప్రధాన విజయరాం, రెడ్డి శంకర్, పేట పద్మావతి, కటారి కమల, దండి పాపారావు, బలివాడ కళావతి , స్థానిక కూటమి నాయకులు, మహిళా సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నూకాలమ్మ అమ్మవారి రెండవ రోజు పునఃప్రతిష్టా మహోత్సవాలు



**నర్సీపట్నం మార్చి 11 మేజర్ న్యూస్:**నర్సీపట్నంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయపునఃప్రతిష్ట మరియు కలశ స్థాపన మహోత్సవాలలో రెండవ రోజు కార్యక్రమాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ రెండవ రోజు విశేష పూజా కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు , వారి సతీమణి శ్రీమతి చింతకాయల పద్మావతి గారితో పాటు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల



విజయ్ , వారి సతీమణి డాక్టర్ సువర్ణ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి పూర్తి పర్యవేక్షణ, సహకారంతో జరుగుతున్న ఈ మహోత్సవాలలో బుధవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ సంకల్పం, గవ్యాంత పూజ, మార్జనలు, వాస్తుపూజ, వాస్తుహోమం, వాస్తుబలి, పర్యగ్ని కరణం తదితర కార్యక్రమాలను ఆగమ శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం అమ్మవారికి లక్షణోద్ధారణం, క్షీరాభిషేకం, గ్రామ ప్రదక్షిణం, జలాధివాసం, ధాన్యాధివాసం, పంచశయ్యాది వాసములను అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. తదనంతరం యాగశాల అర్చన, త్రికుండాత్మక మూలమంత్ర హోమములు, కళాహోమం మరియు శాంతిహోమం కార్యక్రమాలను వైదికులు కన్నుల పండువగా జరిపించారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఈరోజు సాయంత్రం జరగనున్న గంగ కార్యక్రమానికి నర్సీపట్నంలోని మహిళలందరూ భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొనాలని, అమ్మవారి సేవలో పాలుపంచుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## భర్తపై దాడి చేసిన భార్య



**కోటబొమ్మాళి, మార్చి 11, మేజర్‌న్యూస్:** మండలంలోని మంచాలపేట గ్రామానికి చెందిన మంచాల వెంకటరమణపై భార్య మంచాల సునీత, తన సోదరుడు జలుమూరు మండలం పర్లం మాకివలస గ్రామానికి చెందిన గొల్లంగి జగదీష్‌లు దాడిచేసి తీవ్రంగా గాయపర్చారని వెంకటరమణ బుధవారం స్థానిక విలేకర్లుకు తెలిపారు. అయితే గ్రామంలో తన నివాసానికి సమీపంలో ఉన్న తనను మేడపైకి, భార్య, తన సోదరుడు పిలిచి మేడపైన గృహంలో తలుపులు బంధించి గాయపరిచారని, తీవ్రంగా గాయపడిన నన్ను మా కుటుంబీకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని ఆయన తెలిపారు. వారి ఇరువురుతో ప్రాణహానీ ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు మా కుటుంబసభ్యులు పోలీసులకు పిర్యాదు చేయటం జరిగిందన్నారు.

## మంచినీటి కూళాయిలను ప్రారంభించిన బోయిన గోవిందరాజులు



**కోటబొమ్మాళి, మార్చి 11, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మేజరు పంచాయతీ కరణాల వీధి, నాయిబ్రాహ్మణ వీధులకు రూ. 9.20లక్షల ఎంపీపీ నిధులతో నూతనంగా వేసిన వీధి కొళాయిలను బుధవారం రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ అద్యక్షుడు బోయిన గోవిందరాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల త్రాగునీటి సమస్యను గుర్తించి కొలాయిలు ఏర్పాటు చేయటం జరిగిందని వీటిని ఈ ప్రాంత ప్రజలంతా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అద్యక్షుఉ బోయిన రమేష్, పట్టణ అద్యక్షుడు కోరాడ గోవిందరావు, పీఏసీఎస్ డైరెక్టర్ రాంకుమార్, పంచాయతీ కార్యదర్శి చింతాడ సన్యాసిరావు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ పారిపెల్లమ్మ ఫంక్షన్ హాల్ కి 3 లక్షల విరాళం



**మునగపాక మార్చి 11 మేజర్ న్యూస్** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా మంగళవారం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన అనకాపల్లి గౌరీ పిఎస్ఎస్ అధ్యక్షులు కర్రీ మహాలక్ష్మి నాయుడు దంపతులు ఫంక్షన్ హాల్ నిర్మాణమునకు మూడు లక్షల విరాళం ప్రకటించారని మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ మల్ల కనుమ నాయుడు తెలిపారు, ఈ సందర్భంగా మల్ల కనమనాయుడు మాట్లాడుతూ అమ్మవారి ఫంక్షన్ హాల్ నిర్మాణానికి మొదటి దశలో అనకాపల్లి గౌరీ పి ఎస్ ఎస్ చైర్మన్ కర్రీ మహాలక్ష్మి నాయుడురెండు లక్షల విరాళం అందజేశారు, అసంపూర్తిగా ఉండటంతో మళ్లీ ఈరోజు అమ్మవారి సన్నిధానంలో మూడు లక్షల విరాళం ప్రకటించారు, శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారి ఆశీస్సులతో, గ్రామ పెద్దలు సహకారంతో, ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి చేయుటకు కృషి చేస్తానని మాజీ ఉత్సవచైర్మన్ మల్ల కనమనాయుడు తెలిపారు, ఈ సందర్భంగా అనకాపల్లి గౌరీ పిఎస్ చైర్మన్ కర్రీ మహాలక్ష్మి నాయుడు దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు

## హాల్ టికెట్ పై ఉచిత ప్రయాణం



**శ్రీకాకుళం, మార్చి 11, మేజర్‌న్యూస్:** జిల్లాలోని 10వ తరగతి విద్యార్థులు అందరూ మార్చి 16వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు వరకు జరుగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యేవారు హాల్ టికెట్ పై వారి నివాసస్థలము నుండి పరీక్షా కేంద్రము వరకు ఏపీఎస్ఆర్టీసీ పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సులలో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుందని ఈ సదవకాశమును విద్యార్థులు ఉపయోగించు కోవచ్చని జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పల నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వ్యక్తిగత జీవితానికి పరిసరాల పరిశుభ్రత కావాలి



**పలాస, మార్చి 12, మేజర్ న్యూస్:**మానవుని వ్యక్తిగత జీవితానికి పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి శివసాగర్ బీచ్‌లో స్వయంగా చెత్తను సేకరించి,ప్రజలకు మరియు యువతకు ఆదర్శంగా ఎమ్మెల్యే శిరీష నిలిచారు.సముద్ర తీరాలను, పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని ఆమె చేతల్లో చూపించారు.చేయి చేయి కలుపుదాం ,మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం,స్వచ్ఛమైన సమాజం కోసం మనమందరం కలిసి అడుగులేద్దాం అని ఎమ్మెల్యే శిరిష కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వజ్రపుకొత్తూరు మండల అధికారి రమేష్ నాయుడు, వజ్జ బాబురావు, పీరికట్ల విఠల్ రావు, మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు,గొరకల వసంత స్వామి, ఉమామహేశ్వరరావు ,శశి భూషణ్, సింగుపల్లి బాలక్రిష్ణ, మల్లా శ్రీనివాసరావు, మరడ దుర్యోధన, కూటమి నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## రైలు కిందపడి వ్యక్తి మృతి



**కోటబొమ్మాళి, మార్చి 11, మేజర్ న్యూస్:** మండలం హరిశ్చంద్రపురం రైలు నిలయం సమీపంలో బుధవారం నిమ్మాడ జంక్షన్ కు చెందిన తంగుడు వెంకటరమణ (55) రైలు కిందపడి మృతి చెందాడని పలాసా రైల్వే పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మృతుడు నిమ్మాడ జంక్షన్లో ఫాన్ షాపు, నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా కుటుంబ కలహాలతో భార్య భారతి, ఇద్దరు కుమారులు మహేష్, సందీప్లు వేరుగా జలుమూరు మండలం చల్లపేటలో నివాసముంటున్నారనీ, అప్పటి నుంచి ఒక్కడే షాపును నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడని, మృతికి గల కారణాలు తమకు తెలియదని, మనస్తాపంతో మృతి చెంది ఉండవచ్చని, గ్రామస్తులు చెబుతున్నారు. ఈ మేరకు పలాసా జీఆర్పీ ఎస్ఐ ఎ. కోటేశ్వరరావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సూర్య



# నర్సీపట్నంలో ఏరియా ఆసుపత్రిలో ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమం



**నర్సీపట్నం మార్చి 11 మేజర్ న్యూస్:** గర్భాశయ ముఖ క్యాన్సర్ నుంచి ఆడపిల్లలను రక్షించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు లాంఛనంగా ప్రారంభించారు. 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు ఆయన స్వయంగా దగ్గరుండి, ధైర్యం చెబుతూ వ్యాక్సిన్ వేయించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రద్దీని తగ్గించేందుకు తన ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన మూడు అదనపు ఓపీ కౌంటర్లను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినా, ఆడపిల్లల భవిష్యత్తును కాపాడే ఇటువంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు పదివేల రూపాయల వరకు ఖర్చయ్యే ఈ ఖరీదైన టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, అర్హులైన బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి విజ్ఞప్తి మేరకే కేంద్ర ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని గుర్తు చేస్తూ ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీకా పంపిణీ విషయంలో వైద్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ.. వ్యాక్సిన్ వేసే ముందు బాలికల వయసును ఆధార్ కార్డు ద్వారా నిర్ధారించుకోవాలని, వారు అల్పాహారం తీసుకున్నారో లేదో అడిగి తెలుసుకోవాలని సూచించారు. టీకా వేసిన తర్వాత బాలికలను కనీసం అరగంట పాటు పర్యవేక్షణలో ఉంచాలని ఆదేశించారు. ఈ వ్యాక్సిన్‌ను ప్రత్యేక కూలింగ్ వ్యాన్ల ద్వారా నేరుగా పాఠశాలలకే తీసుకెళ్లి విద్యార్థినులకు వేయాలని అధికారులను ఆదేశించారు. టీకా వల్ల ఒకవేళ చిన్నపాటి దుష్ప్రభావాలు కనిపిస్తే, వాటిని రాజకీయం చేస్తూ ప్రభుత్వ వైఫల్యంగా ప్రచారం చేయవద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి పద్మావతి, అయ్యన్న కోడలు డాక్టర్ సువర్ణ, ఆర్డీవో వివి రమణ, ఎమ్మార్వో రామారావు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎం.హైమావతి, డీఐఓ చంద్రశేఖర్ దేవ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, ఏరియ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రశాంతి. పర్యవేక్షణ కమిటీ సభ్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నూకాంబిక హుండి ఆదాయం లెక్కింపు



**అనకాపల్లి, మార్చి 11, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ నూకాంబిక అమ్మవారికి భక్తులు ద్వారా హుండిలలో సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను బుధవారం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానము మండపములో హుండీ లెక్కింపు నిర్వహించారు. జనవరి 8 నుండి మార్చి11వ తేదీ వరకు మొత్తం 62 రోజులలో వచ్చిన ఆదాయం లెక్కింపులో నగదుగా రూ 27 లక్షల11 వేల 713 /- రూపాయలు, బంగారం 11 గ్రాములు, వెండి 550 గ్రాములు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి, దేవాదాశాఖ ఇన్స్పెక్టర్ వసంత కుమార్,ఆలయ ధర్మకర్తలుసూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు,కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసులు తదితర భక్తులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**– జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి**

**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 11, మేజర్‌న్యూస్:** జననాయకుడు, జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ మార్చి 14న జరగనున్న జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను , ఈసారి నియోజకవర్గ విస్తృతంగా నిర్వహించేందుకు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. పిలుపుమేరకు బుధవారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమశెట్టి రామ్కి అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాంకీ మాట్లాడుతూ అనకాపల్లి ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ, మండల కేంద్రాలు, పంచాయతీల స్థాయిలో జనసేన శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణతో పాటు సేవా కార్యక్రమాలను చేపట్టాలని రామ్కి సూచించారు.

# వైయస్ షర్మిల రెడ్డి యాత్రను జయప్రదం చేయండి



**–ఎలమంచిలినియోజక వర్గం సమన్వయకర్త తనకాల అనంతరావు**

**అచ్చుతాపురం మార్చ్ 11 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పర్యటనను జయప్రదం చేయండి, ఎలమంచిలి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అనంతరం తనకాల అనంతరావు పిలుపునిచ్చారు అచ్చుతాపురం ఆక్సిజన్ రిసార్ట్లో జరిగిన పత్రిక సమావేశంలో పిలుపునిచ్చారు ఈనెల 14వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు అచ్చుతాపురం మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై షర్మిల రెడ్డి ప్రసంగిస్తారని అన్నారు, అదేవిధంగా అనకాపల్లి జిల్లాలో గల పలు సమస్యలను, షర్మిల రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు, 2004లో ఆనాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పర్యావరణానికి హాని కలిగించని కంపెనీలు మాత్రమే ఎస్ ఈ జెడ్ లో ఏర్పాటు చేస్తామని అన్నారు, దానికి భిన్నంగా ఈరోజు పూర్తిగా ఫార్మా కంపెనీలు సెజ్ లో ఏర్పాటు అవుతున్నాయని పూర్తిగా అచ్యుతాపురం ప్రాంతం కాలుష్యంతో నిండిపోయిందని అన్నారు, భద్రత ప్రమాణాలు ఫార్మా కంపెనీలు గాలికి వదిలేస్తున్నాయని నిత్యం ఏదో ఒక కంపెనీలో కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని అన్నారు, జిల్లాలో గలసుగర్ ఫ్యాక్టరీలు, మునగపాక ప్రాంతంలో బెల్లం రైతులు సమస్యలు,మరి తీర ప్రాంతంలో మత్స్యకారుల సమస్యలు శ్రీమతి వైయస్ షర్మినా రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం వి ఆర్ రాహుల్ ,ఆర్ ఆర్ నాయుడు,దొడ్డి రవి, నాగు మంత్రి సాయి, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్ జన్మదిన వేడుకలు



**విమాడుగులమార్చి 11 మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దళిత జాతి ముద్దుబిడ్డ సబ్బవరం గణేష్ జన్మదిన వేడుకలు రాష్ట్ర దళిత నాయకులు మరువాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గవర్నమెంట్ హాస్పటల్ రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది మాడుగులు సాయిబాబా మందిరంలో పేదలకు అన్నదాన కార్యక్రమం అలాగే గుడిలో పూజా కార్యక్రమం అభిషేకం చేయించడం జరిగింది. సాయంత్రం అంబేద్కర్ కాలనీలో పుట్టినరోజు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ మాడుగుల కో–ఆపరేటివ్ సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ కొట్నాల త్రినాథ రావు టౌన్ ప్రధాన కార్యదర్శి వద్దాది బాబు ఢిల్లీ నానాజీ టిడిపి సీనియర్ నాయకులు మంగరాజు టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గొడిచెర్ల పీహెచ్సీలో విద్యార్థినిలకు హెచ్ పి వి వాక్సినేషన్



**నక్కపల్లి మార్చి 11 మేజర్ న్యూస్** మండలంలోని గొడిచెర్ల పిహెచ్సిలో బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు హెచ్ పి వి వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం గొడిచెర్లప్రభుత్వ ఉన్నత పాఠశాల లో14,15 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖద్వార కాన్సర్ నివారణ కోసం వాక్సినేషన్ వేయటశీ జరిగిందనిపాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భశీగా 14 ఇయర్స్ నిండిన ఆడపిల్లలకు క్యాన్సర్ వ్యాధి రాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉచితంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అం ధుబా టుల్లో ఉంచారన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో భవాని , బీజేపీ నాయకులుకోసూరు శ్రీనివాసరావు,పోల్నాటి నానాజీ,నక్కపల్లి మండలం మాజీ వైస్ఎంపీపీ వైబోయిన రమణ, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లల నారాయణరావు, ఐ టి డి పి ఇన్చార్జ్ బొండాడ రవిశంకర్, గెడ్డమూరి రమణ, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి వేసవి పరికరాలు అందజేత



**అనకాపల్లి, మార్చి 11, మేజర్‌న్యూస్:** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి డ్యూటీ సమయంలో ఉపయోగపడే ట్రాఫిక్ డ్యూటీ క్యాప్స్, ఎండలో కళ్లను రక్షించే గాగుల్స్, మాస్కలను అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. నారాయణ ఆద్వర్యంలో బుధవారం అందజేశారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా, అనకాపల్లి ఎస్డీపీఓ ఎం.శ్రావణి ఆదేశాలు మేరకు వేసవిలో తీవ్రమైన ఎండలో కూడా నిరంతరాయంగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సామగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది విధుల్లో జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## జన వానికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే సమస్యలను పరిష్కరించాలి

**అచ్చుతాపురం,మార్చ్11,మేజర్‌న్యూస్:**ఎలమంచిలి, నియోజకవర్గంలో



బుధవారం జనవాణి కి వచ్చే ఫిర్యాదుదారులకు సత్తున న్యాయం చేకూర్చే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. మరోసారి వచ్చే విధంగా ఉండకుండా పనులు జరగాలని స్థానిక ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ అధికారులకు సూచించారు.బుధవారం నాడు ఎమ్మెల్యే చాంబర్లో ఏర్పాటు చేసిన జనవాని కార్యక్రమంలో ప్రజా వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేస్తూ, ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై జనానికి వచ్చాక మరొకసారి రాకుండా పని పూర్తి చేసి పంపించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి నాయకులు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక కంపెనీల హెచ్ఆర్ లతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం మార్చ్ 11 మేజర్ న్యూస్:**అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో స్థానిక కంపెనీల హెచ్ ఆర్ లతో సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన కంపెనీ హెచ్ ఆర్ లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పరిశ్రమలను స్థాపించడానికి తోడ్పాటునందిస్తున్న తరుణంలో కంపెనీ వారు కూడా స్థానిక యువతకు తమ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. అలా స్థానికులకు ఉద్యోగాలు కల్పించినట్లైతే కంపెనీలలో ఏదైనా సమస్యలు .అదే విధంగా మీ కంపెనీలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి ఏ అర్హతలు కావాలో ఎలాంటి శిక్షణ మా యువతకు ఇప్పించాలో తెలియపరిస్తే తప్పకుండా వారికి ఆ శిక్షణనిచ్చి పంపిస్తామని అన్నారు.

## మాజీ ముఖ్యమంత్రివర్యులువై ఎస్ జగన్ ను కలిసిన ధర్మవరం సర్పంచ్ అశ్వనినూకరాజు



**అచ్చుతాపురం మార్చ్ 11 మేజర్ న్యూస్మం:**డలంలో గొర్ల ధర్మ వరం పంచాయితీ సర్పంచ్ గొర్లె అశ్విని నూకరాజు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పురం కలిసి అభినందనలు తెలిపారు

## కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో వీధి రోడ్లకు మహర్దశ



**అచ్చుతాపురం మార్చ్ 11 మేజర్ న్యూస్:**ఎలవంంచిలి నియోజకవర్గ కూటమి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మరియు ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఏ పి ఆర్ డి సి చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆశీస్సులతో ఈరోజు రాంబిల్లి మండలం జురాయితీచిందో పంచాయతీ శివారు లోవ పాలెం గ్రామం ఎన్టీఆర్ కాలనీలో సుమారు పది లక్షల రూపాయలతో వేస్తున్న సిమెంట్ రోడ్డుకి ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాంబిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొరగారు మరియు రాంబిల్లి కోపరేటివ్ బ్యాంక్ చైర్పర్సన్ ఎరిపల్లి చిట్టిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో రోడ్లకు మహర్దశ వచ్చిందని ఒక ఇల్లు ఉన్నా సరే రోడ్డు, మంచినీరు, కరెంటు ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం గౌరవ శాసనసభ్యులు ఆధ్వర్యంలో పని చేస్తుందని తెలియజేశారు అదేవిధంగా గ్రామాల్లో ఏ విధమైన సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ఎరిపల్లి అజయ్ , జిరాయితీ చింతవ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెల్లూరి ఆనంద , రాంబిల్లి మండలం జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు ఎరిపల్లి సత్తిబాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చోడిపల్లి గణేష్ చెల్లూరు జగ్గారావు గనగల్ల కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి



**అచ్యుతాపురం మార్చ్ 11 మేజర్ న్యూస్:** రోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులు నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఎస్ఐ సుధాకరరావు అన్నారు. మంగళవారం అచ్యుతాపురం నుండి గాజువాక వెళ్లే రహదారిలో ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలన్నారు. నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

అచ్యుతాపురం మార్చ్ 11 మేజర్ న్యూస్..: రోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులు నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఎస్ఐ సుధాకరరావు అన్నారు. మంగళవారం అచ్యుతాపురం నుండి గాజువాక వెళ్లే రహదారిలో ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలన్నారు. నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ



**రావికమతం మార్చి 11 మేజర్ న్యూస్:** మండల కేంద్రం జల పరిషత్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు స్థానిక కిరాణా వర్తక సంఘం పరీక్ష సామాగ్రి బుధవారం అందజేశారు. పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు వర్తక సంఘం అధ్యక్షులు వెచ్చా రాజు ఒక్కొక్క విద్యార్థికి పరీక్ష ప్లాంక్, రెండు పెన్నులు రెండు పెన్సిల్లు చొప్పున పంపిణీ. చేశారు. ఈ సందర్భంగా కొత్తగా సంఘ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రతి విద్యార్థి కి పదవ తరగతి భవిష్యత్తుకు పునాది వంటిదని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బివి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూడిల్స్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు



**రావికమతం, మార్చి 11, మేజర్‌న్యూస్:** మండలంలో టీ. అర్జాపురం లో బుధవారం న్యూడిల్స్ దుకాణాన్ని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి కోసం తమ ప్రభుత్వం అండగా ఉంటుందనడానికి ఈ నూడిల్స్ దుకాణమే నిదర్శనం అన్నారు గ్రామానికి చెందిన నూకంబికా డ్వాక్రా గ్రూపు సభ్యురాలు ఏలూరు లక్ష్మికి స్వయం ఉపాధి కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ 80వేల రూపాయలు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో లక్ష్మీ ఈ వ్యాపారన్నీ ప్రారంభించిందని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి రంగాలపై ముందుకు వచ్చిన ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోమటి శంకర్రావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు హెచ్ బి వి వ్యాక్సినేషన్



**రావికమతం, మార్చి11, మేజర్ న్యూస్:** మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం విద్యార్థినిలకు హెచ్ బి వి వ్యాక్సిన్ వేశారు. భవిష్యత్తులో బాలికలు సర్వేకల్ క్యాన్సర్ కు గురికాకుండా తీసుకునే చర్యలో భాగంగా ప్రభుత్వం 14 ఏళ్ల ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయాలని అదే సాలు జారీ చేసిందని వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. డీఎస్సీ పరిధిలో 315 మందికి హెచ్బివి వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా ప్రారంభ కార్యక్రమంలో పదిమందికి వ్యాక్సిన్ వేశామని తెలిపారు. నిర్ణీత కాలంలో తమ సిబ్బంది 600 కి వ్యాక్సిన్ వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, డిప్యూటీ తాసిల్దార్ జి అప్పలనాయుడు, వైద్యాధికారిణి నలనీ పుష్ప, సిహెచ్ఓ హేమ సుందర్,, సూపర్వైజర్ కంచిపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.